
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20
కరీంనగర్
శుక్రవారం ○ 4-8-2017



- రేపటి నుంచి మెడికల్ కళాశాల కోసం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నిరవధిక నిరాహార దీక్ష
- ఇప్పటి వరకు లభించని అనుమతి
- అధికారపక్షంపై దండెత్తేందుకు ప్రతిపక్షాల కసరత్తు
- ఐటీ, లెదర్‌పార్కులపై కూడా ఆందోళనకు రంగం సిద్ధం

దీక్షా సమయం


20 ఎకరాల స్థలం.. 350 పడకలతో ఆసుపత్రి.. దానికి అనుబంధంగా 150 పడకలతో మాతాశిశు సంరక్షణ కేంద్రం.. అవసరమైతే మరిన్ని విభాగాలు ఏర్పాటు చేసేందుకు ఖాళీ స్థలం.. ఇలా అన్ని అర్హతలున్నా ప్రభుత్వం కరీంనగర్‌లో వైద్య కళాశాల ఏర్పాటులో జాప్యం చేస్తోంది.. ఈ అంశాన్నే అస్త్రంగా మలుచుకుని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగుతున్నారు. ఇప్పటికే పలుమార్లు వినతీ పత్రాలు ఇచ్చిన ఆయన శనివారం నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేయనున్నారు.. పోలీసులు అనుతించకపోయినా దీక్షకు ఏర్పాటు చేసుకుంటున్నారు.. 2012లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.. అనంతరం అధికారులు శాతవాహన పీజీ సెంటర్‌కు కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని కేటాయించారు.. ఆ ప్రక్రియ అక్కడితో ఆగిపోయింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత 2014లో ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.. ఇది జరిగి మూడేళ్లయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు.. దీంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.. ఇదే కాకుండా ఐటీ, లెదర్ పార్కుల ఏర్పాటు విషయంలో అడుగు ముందుకు పడకపోవడంతో ప్రతిపక్షాలు ఆందోళనలకు సిద్ధమవుతున్నారు..

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

6లో

ఇసుక మాఫియా గుప్పిట్లో

రాష్ట్ర ప్రభుత్వం



- నేరెళ్ల ఘటన బాధ్యులను శిక్షించాల్సిందే
- బాధితుల పక్షాన పోరాడుతాం...
- సంకల్పపర్వంలో ప్రతిపొరుడు పాల్గొనాలి
- బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి పి మురళీధర్‌రావు

-కరీంనగర్ అర్బన్

6లో

తెలంగాణ రాష్ట్రానికి

పట్టిన శని కేసీఆర్



- సీఎం వాఖ్యలు న్యాయవ్యవస్థను కించపరిచేలా ఉన్నాయి
- 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు పరాజయం తప్పదు
- సీఎల్పీ ఉపనేత టి జీవన్‌రెడ్డి

-కరీంనగర్ టౌన్

8లో

ఉనికి కోసమే కాంగ్రెస్

రాజకీయ విన్యాసం



- ఎన్నికల హామీకి కట్టుబడి ఉన్నాం
- మాజీ ఎంపీ 'పొన్నం' దీక్షపై ఐడీసీ చైర్మన్ 'ఈద' ఆగ్రహం

-కరీంనగర్ టౌన్

9లో

విద్య, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం

- లాంగ్‌మార్చ్‌లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు



లాంగ్ మార్చ్‌లో పాల్గొన్న ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు

6లో

తెలంగాణకు లైఫ్‌లైన్

కాళేశ్వరం ప్రాజెక్ట్..

- ప్లానింగ్ కమిషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బీపీ ఆచార్య
- లక్ష్మీపూర్ వద్ద పంప్‌హౌస్‌ను సందర్శించిన ఐఏఎస్‌ల బృందం

9లో

-రామడుగు



ఉద్యోగ పర్వం

మహిళా ఉద్యోగులకు
స్వీయ రక్షణ అవసరం

జగిత్యాల టౌన్ : అత్యాచార ఉదంతాల దృష్ట్యా తమ రక్షణపై మహిళా ఉద్యోగుల్లో ఆందోళన తీవ్రమైంది. ప్రధానంగా రాత్రి వేళల్లో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగినిలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. స్వీయ రక్షణ కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

వ్యక్తిగత జాగ్రత్తలు :
వ్యక్తిగతంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం అవసరమే. ఆపదల సమయంలో సాయం కోరటానికి పోలీస్‌స్టేషన్‌లు, బంధువులు, స్నేహితులు ఆఫీస్ సెక్యూరిటీ సిబ్బంది తదితరుల నెంబర్లు సెల్‌లో ఫీడ్ చేసి ఉంచుకోవాలి. స్వీయ రక్షణ విద్యలు నేర్చుకుని ఉంటే మంచిది. అపరిచితులకు, అవసరం లేదనుకునే వారికి సెల్ నెంబర్ ఇవ్వద్దు. ఆఫీసుకు వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు జనం తిరుగాడే మార్గాల్లోనే ప్రయాణించాలి. వ్యక్తిగత వాహనాలు లేనప్పుడు ప్రజా రవాణా వాహనాల్లోనే ప్రయాణించాలి. ఆఫీసులో ఆలస్యమైతే ఇంటికి ఫోన్ చేసి చెప్పడం మంచిది. బంగారు ఆభరణాలు ధరించి ఆఫీసుకు వెళ్లొద్దు. ఆపద సమయాల్లో దుండగుల కంట్లో కారం చల్లడానికి కారంపొడి కూడా దగ్గర ఉంచుకోవాలి.

వేధింపుల నిరోధక కమిటీ :
మహిళ ఉద్యోగులను లైంగిక వేధింపుల నుంచి రక్షించేందుకు ప్రతి సంస్థలో వేధింపుల నిరోధక కమిటీ ఉంటుంది. ఈ కమిటీకి చట్టపరమైన కొన్ని అధికారాలు ఉన్నాయి. వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను ఈ కమిటీ దృష్టికి తీసుకువెళ్లాలి. వేధింపుల నిరోధక కమిటీలో మహిళ సభ్యులు తప్పక ఉంటారు. మీ సమస్యను వారితో స్వేచ్ఛగా చెప్పుకునే వీలుంది. కమిటీ లేని కార్యాలయాల్లో, సంస్థల్లో ఉద్యోగినులే చొరవ తీసుకుని కమిటీ ఏర్పాటు చేయించుకోవాలి. ఇంకా మహిళ కమీషన్, మానవ హక్కుల కమీషన్‌వంటి అధికారిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకోవచ్చు.

యాజమాన్యాల బాధ్యత :
మహిళ ఉద్యోగుల రక్షణ బాధ్యత యాజమాన్యాలకు, కార్యాలయాల అధిపతులకు ఉంటుంది. రాత్రి డ్యూటీలు, తెల్లవారు జామున డ్యూటీలు మహిళ ఉద్యోగులకు వేయకూడదన్న నిబంధనలు ఉన్నాయి. ఐటీ కంపనీలు, కాల్ సెంటర్లువంటి వాటిలో మహిళలకు రాత్రి డ్యూటీలు వేసినా వారిని క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత యాజమాన్యాలకు ఉంటుంది. ఆస్పత్రుల్లో రాత్రి డ్యూటీ చేసే నర్సులకు, లేడీ డాక్టర్ల రక్షణకు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసే బాధ్యత ప్రధాన వైద్య అధికారులకు ఉంటుంది.

పోలీసుల బాధ్యత :
ప్రతి కార్యాలయంలోనూ, సంస్థల్లోనూ పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు ప్రకటించి, ఎలాంటి ఆపద ఎదురైనా నిర్భయంగా తమకు ఫోన్ చేయాలని సూచించాలి. మహిళలపై వేధింపులకు పాల్పడితే ఎలాంటి శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందో తెలియజేసే బోర్డులను కార్యాలయాల్లో, సంస్థల్లో, ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేయడం వలన చాలా ఉపయోగం ఉంటుంది.

మనోధైర్యం కోల్పోవద్దు
ఉద్యోగ జేఏసీ జగిత్యాల జిల్లా గౌరవాధ్యక్షుడు హరి అశోక్‌కుమార్



ఉద్యోగినులు మనోధైర్యం కోల్పోవద్దు. కొంచెం ధైర్యం, ఇంకొంచెం అప్రమత్తత ఉంటే చాలు. రక్షణ అంశాలను దృష్టిలో పెట్టుకుని ఏ ఆందోళన లేకుండా ఉద్యోగం చేసుకోవచ్చు.

బ్యాంక్ లాకర్ కీ మిస్సయిందా?

మీకోసం



● ఇందుకోసం ఉందో అవకాశం ● లాకర్ బ్రేక్ ఛార్జీ చెల్లించాలి

జగిత్యాల అర్బన్ : దొంగతనాలు పెరుగుతుండటంతో ఇంట్లో విలువైన వస్తువులు దాచుకోవడానికి ప్రజలు భయపడుతున్నారు. సురక్షితమైన బ్యాంకు లాకర్ సదుపాయం కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఆభరణాలు, విలువైన వస్తువులు, పత్రాలను బ్యాంక్ లాకర్‌లో దాచుకుంటున్నారు. లాకర్ కేటాయించేటప్పుడు ఖాతాదారులకు బ్యాంకు అధికారులు ఒక తాళం చెవి ఇస్తారు. మరొక తాళం చెవి అకౌంటెంట్, బ్యాంక్ మేనేజర్‌ల వద్ద ఉంటుంది. ఈ రెండు తాళం చెవులు ఉంటే తప్ప లాకర్ ఓపెన్ కాదు. అయితే బ్యాంక్ అధికారులు ఇచ్చిన తాళం చెవి పోతే కొత్త తాళం చెవి కోసం ఏమి చేయాలని చాలా మంది ఇబ్బందులు పడుతుంటారు. లాకర్ కీ పోతే ఎలా పొందాలనే సమాచారం 'మీకోసం'...

ఖాతాదారుడిదే బాధ్యత...

బ్యాంక్ లాకర్‌లో ఉండే వస్తువులను క్రమ పద్ధతిలో పెట్టుకోవడం, లాకర్ తాళం చెవి జాగ్రత్తగా భద్రపరుచుకోవడం ఖాతాదారుడి బాధ్యత. పొరపాటున వల్ల లాకర్ తాళం పోయినప్పుడు, లాకర్‌లోని వస్తువులు పోతే అందుకు బ్యాంక్ ఎలాంటి బాధ్యత తీసుకోదు. లాకర్ కేటాయింపునకు సంబంధించిన ఒప్పంద పత్రాల్లోనే ఈ విషయం స్పష్టంగా ఉంటుంది.



లాకర్ బుక్‌లో సంతకం...

లాకర్ ఓపెన్ చేసే ప్రతిసారి ఖాతాదారుడు బ్యాంక్ లాకర్ బుక్‌లో సంతకం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత బ్యాంక్ సిబ్బంది వచ్చి తమ వద్ద ఉన్న తాళం చెవి, ఖాతాదారుడి వద్ద ఉన్న తాళం చెవితో లాకర్‌ను ఓపెన్ చేస్తారు. ఇలా రెండు కీలు ఉపయోగిస్తేనే లాకర్ ఓపెన్ అవుతుంది. ఒకవేళ పోయిన లాకర్ కీ ఎవరైనా తస్కరించిన సందర్భంలో దొరికిన వ్యక్తిని గమనించకుండా ఏమరపాటుగా బ్యాంక్ సిబ్బంది ఖాతాదారుడి పూర్తి వివరాలు చెక్ చేయకుండా ఓపెన్ చేస్తే అందుకు బ్యాంక్ అధికారుల బాధ్యత ఉండదు. ఒక ఖాతా లాకర్‌కు ఇద్దరు, ముగ్గురు వరకు మాత్రమే లాకర్ తెరిచే సభ్యులుగా అధికారులు అనుమతిస్తారు. ముందుగా లాకర్ కీ పోయిన వెంటనే సంబంధిత బ్యాంక్ అధికారులకు తెలియజేయాలి. దీంతో ఆ లాకర్‌ను ఇక ఎవరు ఆపరేట్ చేయకుండా తగు చర్యలు చేపడుతారు. తాళం చెవి పోయిన విషయాన్ని బ్యాంక్‌కు తెలియజేసే సమయంలో మీ లాకర్ నెంబర్ లేదా కీ నెంబర్‌లను తెలియజేయాల్సి ఉంటుంది.



కొత్త తాళం చెవి కోసం రుసుం చెల్లించాలి...

ఖాతాదారుడు తన లాకర్ కీ పోయిన విషయాన్నిరాతపూర్వకంగా బ్యాంక్‌కు తెలియజేయగానే, బ్యాంక్ సిబ్బంది లాకర్ తయారు చేసిన కంపెనీ ప్రతినిధిని పిలిపించి ఖాతాదారుడి సమక్షంలోనే లాకర్ బ్రేక్ చేసి ఓపెన్ చేస్తారు. తర్వాత మరో తాళం చెవి ఇస్తారు. ఇందుకోసం ఆయా బ్యాంక్‌లను బట్టి రూ.250 నుంచి 1200 వరకు జరిమానా, సర్వీస్ ఛార్జీల కింద వసూలు చేస్తాయి. అలాగే లాకర్ బ్రేక్ చేసినందుకు, వచ్చిన వ్యక్తికి ఛార్జీలు, కొత్త తాళం చెవి ఇచ్చినందులకు మొత్తం కలిపి రూ.3 వేల వరకు ఖర్చవుతుంది. ఇదంతా జరుగడానికి చాలా సమయం పడుతుంది. కాబట్టి లాకర్ తీసుకున్న వారు కీ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

లాకర్ బ్రేక్ చేయాలంటే రుసుము చెల్లించాలి...
● గాజంగి వేణు, సహకార సంఘం బ్యాంక్ సీఈవో, జగిత్యాల



ఖాతాదారులకు కేటాయించిన కీ పోయినప్పుడు మళ్లీ కొత్త కీ కావాలంటే ముందుగా లాకర్ బ్రేక్ చేయాలి. ఇందుకోసం బ్యాంకుకు సమచారం ఇస్తే వారు లాకర్ తయారు చేసిన కంపెనీ ప్రతినిధిని పిలిపిస్తారు. ఖాతాదారుడి సమక్షంలో లాకర్ బ్రేక్ చేసి, మరో నూతన కీ అందజేస్తారు. లాకర్ కీ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండటం ఉత్తమం.

ధర్మపురి ఆలయ సమాచారం

ధర్మపురి శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో వసతి సౌకర్యాలు

ధర్మశాలలు (కాటేజీలు): (24గంటలకు)


1) ఎ/సి గదులు (బస్టాండ్ వద్ద)	రూ.750
2) నాన్ ఎ/సి గదులు (బస్టాండ్ వద్ద)	రూ. 400
3) ఎ/సి సూట్స్ (దేవాలయం వెనుక)	రూ. 750
4) టి.టి.డి వసతి గదులు	రూ. 150
5) ఎస్.ఆర్.ఆర్. ధర్మశాల వసతి గదులు	రూ. 150

హరిత హోటల్ (టూరిజం):

1) ఎ/సి గదులు	రూ. 1,050
2) నాన్ ఎ/సి గదులు	రూ 600

ఫోన్ నెంబర్లు:

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం	08724-273227
శ్రీలక్ష్మీ నరసింహ స్వామి సదన్	08724-273888
టీటీడీ ధర్మశాల	08724- 273253



దేవస్థానం కార్యనిర్వాహణాధికారి	: 9491000706
హరిత హోటల్ యూనిట్	: 8499830816

మఠం: ధర్మపురి శ్రీ మఠం

ధర్మపురికి చేరుకునే రోడ్డు మార్గాలు:
ఆదిలాబాద్ జిల్లా నుంచి రాయపట్నం ఎన్‌హెచ్ 63 మీదుగా, కరీంనగర్ నుంచి రాయపట్నం హైవే మీదుగా, నిజామాబాద్ నుంచి జగిత్యాలమీదుగా ఎన్‌హెచ్ 63పైన ధర్మపురి క్షేత్రానికి చేరుకోవచ్చు.

- ధర్మపురి

వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలి
● ఆకుల సత్యం, టీఎన్‌జీవోల సంఘం జగిత్యాల జిల్లా కమిటీ సభ్యుడు

జగిత్యాల టౌన్ : వైద్య ఆరోగ్య శాఖ, వైద్య విధాన పరిషత్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు, వైద్యులకు, సిబ్బందికి ఆరోగ్య కార్డులు జారీ చేయాలి. ఆగస్టు నుంచి వైద్య విధాన పరిషత్ ప్రత్యేక సంస్థగా కొనసాగడంతో వేతనాలను ట్రెజరీ ద్వారా చెల్లించడం లేదు. ప్రతి నెల జీతాలు ఆలస్యంగా వస్తున్నందున ఇబ్బందులు పడుతున్నాం. మొదటి తారీఖునే వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపాలి. బ్రిటీష్ కాలం నాటి సర్వీస్ రూల్స్ మార్చాలి. వైద్య, విద్య పరిషత్‌లో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరించాలి.



ఉద్యోగి వాయిస్

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ టౌన్: ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్ 5ను పురస్కరించుకొని 2017 సంవత్సరానికిగాను జాతీయ, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపిక కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి పి రాజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హతగల ప్రైమరీ, సెకండరీ, అంగవైకల్యం, స్పెషలిస్టు, సంస్కృత/అరబిక్, సీబీఎస్ఈ టీచర్లు, 15 సంవత్సరాల సర్వీసు కలిగిన ఉపాధ్యాయులు, 20 సంవత్సరాల సర్వీసు కలిగిన ప్రధానోపాధ్యాయులు నిర్ణీత నమూనాలో ఈ నెల 5వ తేదీలోపు జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సంబంధిత పర్యవేక్షణాధికారుల ద్వారా దరఖాస్తులను సమర్పించాలని కోరారు.

మైనార్టీ గురుకులాల ఖాళీ సీట్లలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ టౌన్: జిల్లాలో 2017-18 విద్యా సంవత్సరానికిగాను ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తున్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 5, 6, 7, 8వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీ సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 5, 6, 7, 8వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం విద్యార్థులు ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు సమర్పించి ప్రవేశం పొందాలని పేర్కొన్నారు. టీసీ, బోనఫైడ్ ధ్రువీకరణ పత్రాలు లేనిచో తల్లిదండ్రుల డిక్లరేషన్ ఆధారంగా ప్రవేశాలు పొందవచ్చని, ఉమ్మడి కరీంనగగర్ జిల్లాలోని మైనార్టీ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉద్యోగినులకు హాస్టల్ సౌకర్యం

కరీంనగర్ టౌన్: జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగినుల కోసం తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సివిల్ హాస్పిటల్ వెనుక, క్రిస్టియన్ కాలనీలో వసతిగృహం నిర్వహించబడుతుందని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ ఎం శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల ప్రభుత్వ, ప్రభుత్వేర సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7660022511, 0878-223060 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

తిమ్మాపూర్: మండలంలోని అల్గునూర్ ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మానకొండూర్ మండలం లలితాపూర్ గ్రామానికి చెందిన రుద్రోజు సంపత్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

నేడు 'చలో నేరెళ్ల' టీడీపీ బస్సుయాత్ర

కరీంనగర్ టౌన్: ఇసుక లారీ ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలతో పాటు ఇసుక లారీ దహనం ఘటన కేసులో అక్రమంగా అరెస్టయి బెయిల్‌పై విడుదలైన 8 మంది బాధితులను పరామర్శించేందుకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చలో నేరెళ్ల బస్సు యాత్ర చేపట్టనున్నట్లు ఆ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక లారీ ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, పోలీసుల చేతుల్లో చావు దెబ్బలు తిన్న 8 మంది బాధితులకు న్యాయం చేయాలని, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన అక్కడి జిల్లా ఎస్పీని సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఈ కార్యక్రమం చేపడుతుందని ఆయన వివరించారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుందని, ఉదయం 10.30 గంటలకు నేరెళ్ళకు చేరుకుంటుందని డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ తెలిపారు. ఈ బస్సు యాత్రలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ రేవంత్‌రెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఇనుగాల పెద్దిరెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, రాంమోహన్‌రావు, శోభారాణి తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. నేరెళ్లలో ఇసుక లారీ ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేస్తారని తెలిపారు.

అనంతరం టీడీపీ ప్రతినిధులు వేములవాడకు వెళ్లి ఇసుక లారీ దహనం కేసులో అక్రమంగా అరెస్టయి బెయిల్‌పై విడుదలైన వారిని పరామర్శిస్తారని తెలిపారు. చలో నేరెళ్ల కార్యక్రమానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి వచ్చి విజయవంతం చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ కోరారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

● టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేణికుంట వినోద్‌రెడ్డి



కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు

గణేశ్‌నగర్: హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని శ్రీకొండ లక్ష్మన్ హార్టికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న దీక్షకు బుధవారం మద్దతు తెలిపేందుకు వెళ్లిన తెలుగుదేశం పార్టీ శాసనసభ పక్ష నేత వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నామని టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేణికుంట వినోద్‌రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో టీఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో కళ్లకు గంతులు కట్టుకొని అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేణికుంట వినోద్‌రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా హార్టికల్చర్ విద్యార్థులు దీక్షలు చేస్తున్నా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం తెలుగుదేశం వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి వారికి సంఘీభావం తెలుపడానికి వస్తున్నాడని నెపంతో అర్ధరాత్రి లేడీస్ హాస్టల్‌లోకి చొరబడిన మగ పోలీసులు విద్యార్థినుల పట్ల వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉం దన్నారు. విద్యార్థులను పరామర్శించడానికి తెలుగుదేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి శాంతియుతంగా మద్దతు తెలుపడానికి వెళ్తుండగా పోలీసులు వీధి రౌడీలుగా, గూండాలుగా ప్రవర్తించి అరస్టు చేయడాన్ని టీఎన్‌ఎస్‌ఎఫ్ పక్షాన ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మిగిలింది నీకు 2 సంవత్సరాలే. ఇప్పటికే అవినీతి పాలన 3 సంవత్సరాలు గడిచిపోయిందని, తెలంగాణ విద్యార్థులు ఏకమై నీకు ఉద్వాసన పలికే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో టీఎన్‌ఎస్‌ఎఫ్ ఉద్యమ పోరు యాత్ర ప్రారంభించి సీఎంను గద్దె దించేంత వరకు పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్‌రెడ్డి, మధుకిరణ్, మణి, సంతు, గోపాల్, రాకేష్, శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

గోదావరి కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

గోదావరి మహాహారతి ఉత్సవ కమిటీ కన్వీనర్ వీరగోపాల్



సమావేశంలో మాట్లాడుతున్న వీరగోపాల్

కరీంనగర్ అర్బన్: ధర్మపురి వద్ద గోదావరినదిలో నీరు కలుషితం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని గోదావరి మహాహారతి ఉత్సవ కమిటీ కన్వీనర్ వీరగోపాల్ విజ్ఞప్తి చేశారు. శ్రీనివాస హోటల్‌లో గురువారం గోదావరి మహాహారతి ఉత్సవ కమిటీల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పవిత్రమైన ధర్మపురి క్షేత్రం గోదావరి నదిలో మురికినీరు కలిసి కలుషితం అవుతోందని, చర్యల కోసం సీఎం, సంబంధిత జిల్లా మంత్రులకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. 2012లో ధర్మపురిలో గోదావరి మహాహారతి ఉత్సవాలు ప్రారంభమై కొనసాగుతున్నాయని అన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరినదిపై 48 ఘాట్లు ఉన్నాయని తెలిపారు. గత ఏడాది 24 ఘాట్లలో గోదావరి మహాహారతి నిర్వహించామన్నారు. కార్తీక మాసంలో గోదావరి మహాహారతి ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. గోదావరి నది ఒడ్డున ఉన్న అన్ని గాయాలలో ఉత్సవ సమితి కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. గోదావరి మహాహారతి ఉత్సవ కమిటీ ధార్మిక కార్యక్రమాలతో పాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామని వీరగోపాల్ తెలిపారు. ఉత్తర తెలంగాణలోని గోదావరి మహాహారతి ఉత్సవ కమిటీ జిల్లా బాధ్యులతో సమీక్ష జరిపి కార్తీక మాసంలో నిర్వహించనున్న ఉత్సవాలపై ఒక ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో సమితి రాష్ట్ర ప్రతినిధి దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

5న ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

కృత్రిమ అవయవాల పంపిణీకి పరీక్షలు

ఆంధ్రజ్యోతిప్రతినిధి, కరీంనగర్: మధ్యప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి, తెలంగాణకు చెందిన ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరిచే స్థాపించబడిన ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న కరీంనగర్ ఎస్‌వీజేసీ కళాశాలలో కృత్రిమ అవయవాలు చేతి కర్రలు, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, వినికిడి వస్తువులను పంపిణీ చేసేందుకు పరీక్షలను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. కృత్రిమ అవయవాల కోసం గత నెలలో దరఖాస్తు చేసుకున్న వారందరు ఈ నెల 5న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్‌వీజేసీ జూనియర్ కాలేజి మాణికేశ్వరి కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ రోడ్డు కరీంనగర్‌లో హాజరు కావాలని సూచించారు. దరఖాస్తుదారులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు సదరన్ సర్టిపికెట్, ఆధార్ కార్డులు తీసుకు రావాలని, డాక్టర్ల బృందం దివ్యాంగులను పరీక్షించి వారికి అవసరమయ్యే పరికరాలను సెప్టెంబర్ నెలలో నిర్వహించే కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి, అందజేస్తారని తెలిపారు. ఇతర వివరాలకు 9849729170, 9908887775 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

మంచిర్యాల జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారు భవిత డిగ్రీ కళాశాల బెల్లంపల్లిలో ఈ నెల 6న ఉదయం 7 గంటల నుచి 12 గంటల లోపు హాజరు కావాలని, వివరాలకు 9866108843, 9959404568 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

రెడ్డి జాగృతి జిల్లా కార్యవర్గం

సుభాష్‌నగర్: రెడ్డి జాగృతి జిల్లా కార్యవర్గాన్ని గురవారం సంఘం ప్రధాన కార్యదర్శి వై మధుసూదన్ రెడ్డి, యూత్ నేషనల్ ప్రెసిడెంట్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కె శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడిగా పోరెడ్డి శంతన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రావుల కిరణ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుర్రం విష్ణువర్ధన్ రెడ్డి, గుర్రం రాజిరెడ్డి, మద్దూరి రవీందర్ రెడ్డి, పబ్బతి రంగారెడ్డిలను నియమించారు. డిజిటల్ విభాగం ఇన్‌చార్జిగా బొబ్బల రవీందర్ రెడ్డి, రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా సంది సరేందర్ రెడ్డి, యూత్ విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ వేముల సుదర్శన్ రెడ్డిలు నియమితులయ్యారు.

తెలంగాణ కళాకారులు సినీ రంగంలో రాణించాలి

సుభాష్‌నగర్: తెలంగాణ కళాకారులు సినీరంగంలో రాణించాలని కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ అన్నారు.గురువారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ప్రీజ్ చిత్ర హీర సంపత్ కుమార్ జన్మదిన వేడుకలను నిర్వమించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కేక్‌ను కట్ చేశారు. అంతే కాకుండా మొక్కలు పంపిణీ చేశారు.సంపత్‌కుమార్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని కరీంనగర్‌లో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈకార్యక్రమంలో నిర్మాత ఎడ్ల మల్లేశం, రవళి,సొల్లు అజయ్‌వర్మ, దర్శకుడు సాయికృష్ణ, కొ రియోగ్రాఫర్స్‌ఆకాష్,రజాక్,చిన్నా,శ్రీనివాస్‌లుపాల్గొన్నారు

ఉచిత అనీమియా శిబిరం


మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ బీఎన్‌రావు

సుభాష్‌నగర్: డాక్టర్ బీఎన్‌రావు హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సుభాష్‌నగర్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత అనీమియా (రక్తహీనత) శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించివారికి మం దులు, పోషక పదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌మోహన్‌రెడ్డి, గైనకాలజి వైద్యులు డాక్టర్ ఝాన్సి, పాఠశాల ఇంచార్జి నీరజ, ఉపాధ్యాయులు కె నరేష్, జి దీప, శోభారాణి, నర్సింహాచారి, సుహాసిని, సిబ్బంది పాల్గొన్నారు.

సంఘాలు - నియామకం


సంజయ్‌కుమార్

టవర్‌సర్కిల్: జాతీయ బీసీ విధ్యార్థి సంఘంకరీంనగర్ జిల్లా అధ్యక్షుడుగా శంకరపట్నం మండలంనకు చెందిన జక్కని సంజయ్‌కుమార్ ఎన్నికైనారు.గురువారం ఈమేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్ అరుణ్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. సంజయ్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు, రాష్ట్ర కార్యదర్శి ఉపు రవీందర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు తంగళ్‌పెల్లి రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు రణదీర్ సింగ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్‌గా రమేశ్


గుండేటి రమేశ్

కరీంనగర్ కల్చరల్: బీజేపీ సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్‌గా సినీ గీత రచయిత గుండేటి రమేశ్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి నియమించారు. ఈ మేరకు గురువారం నియామక పత్రాన్ని అందించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను తన కళాబృందాల ప్రదర్శనల ద్వారా ప్రజలకు వివరిస్తూ పార్టీ పటిష్టతను మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలనుజనంలో విస్తృతంగాప్రచారం చేసేందుకు కృషి చేస్తానని రమేశ్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా, రాష్ట్ర, జాతీయ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌సీసీ కెడెట్లకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ


చెక్కులను అందుకున్న ఎన్‌సీసీ కెడెట్లతో అతిథులు

కరీంనగర్ స్పోర్ట్స్: ఎన్‌సీసీతో పాటు చదువులోను ప్రతిభ కనపరిచిన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కార్ఖనగడ్డ ఎన్‌సీసీ కెడెట్లకు ఒక్కొక్కరికి రూ. 6 వేల చెక్కులను ప్రదానం చేశారు. ఈ చెక్కులను గ్రూప్ కమాండర్ కల్నల్ డికె గుప్త చేతుల మీదుగా ఎన్‌సీసీ కెడెట్లు బి స్వాతి, ఈ లవన్‌కుమార్, కె రమేశ్, జె భరత్‌లకు అందించారని పాఠశాల ఎన్‌సీసీ అధికారి వి రాజేష్ తెలిపారు. ఈసందర్భంగా ఎన్‌సీసీ అధికారి రాజేష్‌ను, ఎన్‌సీసీ కెడెట్లను ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పి బాల్‌రెడ్డి ఉపాధ్యాయ బృందం అభినందించారు.

కూరగాయల ధరలపై తెలుగు యువత వినూత్న నిరసన

కరీంనగర్ టౌన్: పెరిగిన కూరగాయల ధరలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ గురువారం తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు గాజెరమేశ్ ఆధ్వర్యంలో వినూత్నరీతిలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక శనివారం వీక్లీ బజార్‌లోని కూరగాయల మార్కెట్ ప్రధాన ద్వారం వద్ద తాడుకు వేలాడదీసిన కూరగాయలను చూస్తూ వట్టి అన్నం తింటూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గాజె రమేశ్ మాట్లాడుతూ కూరగాయల ధరలు ఆకాశాన్నంటి పోవడంతో వాటిని కొనలేని స్థితిలోసామాన్య, మధ్య తరగతి కుటుంబాలు పచ్చి పులుసుకే పరిమితం కావాల్సి వస్తోందని,పౌష్టికాహారం కోసం కూరగాయలను కొనుగోలు చేసే పరిస్థితి లేక కూరగాయలను చూస్తూ తినాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.జూన్ నుంచి కూరగాయల దిగుమతులు తగ్గడంతో ధరలు పెరుగుతాయనే విషయం తెలిసి కూడా ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు ఎందుకు చేపట్టలేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్వాకం, దళారుల దోపిడి విధానం వల్లనే కూరగాయల ధరలు పెరిగాయని ఆరోపించారు. ధరలను అదుపు చేయాల్సిన ప్రభుత్వం ఆ దిశగా నామమాత్రపు చర్యలు తీసుకోకుండా దళారులను ప్రోత్సహించే విధానాలను అవలంభించడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన కూరగాయలు పండించిన రైతులకు వాటికి ధర నిర్ణయించే అధికారం లేకుండా పోయిందని, దళారులే ధరలు నిర్ణయిస్తూ ఇటు కూరగాయలు పండించిన రైతులను నట్టేట ముంచుతూనే అటు కూరగాయల కొనుగోలుదారులను నడ్డి విరుస్తున్నారన్నారు. ముందస్తు చర్యలు చేపట్టకపోవడమే కూరగాయల ధరలు పెరుగుదలకు కారణమని, ఇప్పటికైనా ప్రభుత్వం ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెదేపా నగర అధ్యక్షుడు కళ్యాడపు ఆగయ్య, పార్టీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడెపు కమలాకర్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి నాగుల బాలగౌడ్, కార్యదర్శి పుప్పాల రఘు, అధికార ప్రతినిధి ఆవుదుర్తి విజయ్‌కుమార్, తెలుగుమహిళా జిల్లా అధ్యక్షురాలు తీట్లఈశ్వరి, తెలుగు యువత నగర అధ్యక్షుడు జెల్లోజి శ్రీనివాస్, నగర పార్టీకార్యదర్శి ఎర్రబెల్లి రవీందర్, ప్రచార కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, పార్టీ నాయకకులు దాసరి రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, ఉల్లెందుల నర్సయ్యలు పాల్గొన్నారు.


కూరగాయల ధరలపై టీడీపీ నాయకుల వినూత్న నిరసన

శ్రీచైతన్యలో డాక్టర్ భార్గవ్‌కు ఘనంగా నివాళులు

కరీంనగర్ టౌన్: రసాయన, జీవశాస్త్ర విభాగంలో అత్యున్నత పరిశోధనలు చేసిన శాస్త్రీయ స్ఫూర్తి ప్రదాత పుష్పమిత్ర భార్గవ మనందరికి మార్గనిర్దేశనం చేయాలని డాక్టర్ బుర్ర మధుసూధన్‌రెడ్డిఅన్నారు. గురువారం శ్రీచైతన్య పీజీ కళాశాలలో రసాయన, జీవశాస్త్ర విభాగాలు ఏ ర్పాటు చేసిన సంతాప సమావేశంలో డైరెక్టర్ బి మధుసూధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్ సదాశివశర్మ, వైస్ ప్రిన్సిపాల్ ఎల్‌శ్రీనివాస్, హెచ్‌ఓడీలు విద్యార్థులు పాల్గొని సంతాప సూచకంగా ఒక నిమిషంపాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలమేధావిగా రాణించి 16వ ఏటనే డిగ్రీ పూర్తిచేసి 21వ ఏట నే పీహెచ్‌డీ పట్టా పొందిన పీఎం భార్గవ ఉస్మా నియాలో రసాయన శాస్త్ర ఉపన్యాసకులుగా కేంద్ర ప్ర భుత్వ పరిశోధనాలయంలో ఐఐసీటీ జీవ రసాయన రంగంలోకి అనంతరం సెంటర్‌ఫర్ సెల్యూలర్ మాలి క్యులార్ బయోలజిని స్థాపించి వ్యవస్థాపక డైరెక్టర్‌గా దశాబ్దానికి పైగా సేవలందించారు. మూఢ నమ్మకాల పట్ల విశ్వాసాన్ని చూపని ఆయన ప్రజలకు హేతుబద్ధంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు ఆయ న నుస్ఫూర్తిగా తీసుకొని పరిశోధన రంగంలో మం చి పట్టు సాధించాలని ప్రిన్సిపల్ సదాశివ శర్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో డైరెక్టర్ బుర్ర మధుసూధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్ సదాశివ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ ఎల్‌శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

శిశువుకు తల్లిపాలు మేలు

● కార్పొరేటర్ ఎల్ రూప్‌సింగ్

గణేశ్‌నగర్: ప్రతి శిశువుకు తల్లిపాలు ఎంతోమేలని 26వ డివిజన్ కార్పొరేటర్ ఎల్ రూప్‌సింగ్ అన్నారు. గురువారం కోతిరాంపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలకు ఆయన ము ఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి బిడ్డకు మొదటగా తల్లిపాలుమాత్రమే ఇవ్వాల న్నారు. ఆరునెలల వరకు తల్లిపాలతోపాటు అనుబంధ పోషకాహారం ఇవ్వాలన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. డబ్ల్యువో శారద మాట్లాడుతూ తల్లిపాలలో ఎక్కువ శక్తి ఉంటుందన్నారు. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. తట్టు, రుబెల్లాపై అవగాహన కల్పించారు. 9 నెలలు నిండిన పిల్లల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ శారద, ఏఎన్‌ఎం సిహెచ్ భాగ్య, కోతిరాంపూర్ డివిజన్ ప్రెసిడెంట్ రఘురాం, అంగన్‌వాడి టీచర్లు శ్యామల, సరిత, పద్మ, స్వరూప, గిరిజ, సునీత, రమ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

కొత్తపల్లి: వినాయకునినవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని కరీంనగర్ రూరల్ సీఐ శశిధర్‌రెడ్డి, గణేష్‌మండపాల నిర్వాహకులకు సూచించారు. గురువారం చింతకుంటలోని కొత్తపల్లి మండల పోలీస్‌స్టేషన్‌లో గణేశ్ ఉత్సవ నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు. మండపాలకు ప్రతి ఒక్కరు పేరు నమోదు చేసుకోవాలని సౌండ్ సిస్టం, మైక్‌లకు, అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు రమేశ్, తిరుమల్, గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వహకులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫస్టియర్ సెకండ్ సెమ్ ఫలితాల్లో ప్రైవేట్ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్: శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫస్టియర్ సెకండ్ సెమిస్టర్ ఫలితాల్లోప్రైవేట్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. శివానీ డిగ్రీ కళాశాల విద్యార్థులు చొక్కాల అంజలి, బండి పెల్లి రమ్య, కల్లూరి మనీష 10 జీపీఏ సాధించి ప్రతిభ చాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి సతీష్ తెలిపారు.

బీఎస్సీలో 15 మంది విద్యార్థులు గణితం, ఫిజిక్స్, స్టాటస్టిక్స్ సబ్జెక్టులలో 4/4 గ్రేడ్ పాయింట్లు సాధించారని ఆయన పేర్కొన్నారు. బీకాంలో శ్రావణపల్లి శ్రీలత, నూనె మౌనిక దేవ సాని సుష్మ 9.8 జీపీఏ, 8 మంది విద్యార్థులు 5/5 గ్రేడ్ పాయింట్లు,81మంది విద్యార్థులు 9జీపీఏ కం టే ఎక్కువ గ్రేడ్‌పాయింట్లు సాధించినట్లు తెలిపా రు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు డైరెక్టర్లు ఎంనరేందర్ రెడ్డి, బిప్రభాకర్ రెడ్డి, సిహెచ్ విజేందర్, అధ్యాపకులు అభినందించారు.

డిగ్రీ ప్రథమ సంవత్సరం రెండో సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక కిమ్స్ డిగ్రీకళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు.

బీఎస్సీలో కొడిముంజ శివాని 9.84, అల్లిబోయిన స్వప్న 9.28, భూపతిమానస 9.12, ఎంపీసీలో బి జ్యోతి 9.68, కె సాయి సౌజన్య 9.8, సతికం సౌమ్య 9.32,దేవునూరి అర్చన 9.48, బైరి గణేశ్ 9.48, గాలి ఉషారాణి 9.04, మాసిపెద్ది సుప్రియ 8.68, బీకాంలో గాలిపెల్లి శిరీష, 8.37, తాండ్ర జ్యోత్స్న 8.37, వేల్పుల మధు 8.27, రేగుల రాధిక 8.17, సంపంగి రజనీ 8.2 గ్రేడ్ పాయింట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ అర్జున్‌రావు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు కళాశాల చైర్మన్ డాక్టర్ రవీందర్‌రావు, కరస్పాండెంట్ దేవేందర్‌రావు, అధ్యాపకులు అభినందించారు.

రేపు గ్రూప్ అభ్యర్థులకు అవగాహన సదస్సు

కరీంనగర్ టౌన్: నగరంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో గ్రూప్-1 పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు మారుతున్న ట్రెండ్‌లపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఎల్‌ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఉచిత అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు ఆసంస్థ చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన విన్ ఐఏఎస్ అకాడమీ సౌజన్యంతో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గం టల వరకు నిర్వహించే ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, విశిష్ట అతిథులుగా జగిత్యాల కలెక్టర్ శరత్, ఆర్డీవో నరేందర్‌లు హాజరవుతారని చెప్పారు. గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో, మెయిన్స్‌లో కొత్తగా వస్తున్న ట్రెండ్స్, ఆన్సర్ రైటింగ్ టెక్నిక్స్, సమకాలిన ధృక్పథాన్ని అవలంభించిన తీరు, జనరల్ ఎస్‌ఏ టెక్నిక్స్‌పై ఈ సదస్సులో అవగాహన కల్పిస్తారన్నారు. ఔత్సాహిక అభ్యర్థులకు 50 శాతం ఫీజు రాయితీతో కోచింగ్ అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఉచిత అవగాహన సదస్సుకు హాజరయ్యే అభ్యర్థులకు గ్రూప్-1 సిలబస్ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.
WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

హుజూరాబాద్	94404 88640	జమ్మికుంట రూరల్	96768 63889
హుజూరాబాద్ టౌన్	99124 51900	ఇల్లందకుంట	98499 59080
హుజూరాబాద్ రూరల్	85006 02560	శంకరపట్నం	98665 69102
సైదాపూర్	98663 87053	వీణవంక	99487 92768
జమ్మికుంట	99854 78689		

గ్రేడ్-బికి వెన్కేపల్లి సహకార సంఘం

● మండలంలో అయిదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ● కొనుగోలు కేంద్రాల ద్వారా సంఘానికి రూ. 25లక్షల ఆదాయం
● అభివృద్ధి పథంలో ది విశాల సహకార సంఘం

సైదాపూర్: మండల కేంద్రంలోని వెన్కేపల్లి-సైదాపూర్ ది.విశాల సహకార సంఘం.లి గ్రేడ్-సి నుంచి గ్రేడ్ -బికు రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో రెండు సహకార సంఘాలు ఉండగా వెన్కేపల్లి సహకార సంఘం క్రింద 16 గ్రామాలున్నాయి. వెన్నంపల్లి సహకార సంఘం కింద మూడు గ్రామాలున్నాయి. వెన్కేపల్లి-సైదాపూర్ సహకార సంఘం1960లో ఆవిర్భవించింది. ఈ సహకార సంఘంలో మొత్తం 11980 సభ్యులుండగా, ఓటు హక్కు ఉన్న సభ్యులు 4900 ఉన్నారు. కొత్తగా సభ్యత్వం తీసుకునే వారికి రూ. 300 వసూల్ చేస్తున్నారు. సంఘం ద్వారా రూ. 20,60,67,550ల టర్నోవర్ జరిగింది. సంఘంలో రూ. 60,55,890 సభ్యుల వాటాలుండగా, రూ.9,04290 సభ్యుల డిపాజిట్లు, సెంట్రల్ బ్యాంక్ వాటా రూ.53,69,900 ఉన్నాయి. సంఘం ద్వారా రూ. 3.21 కోట్ల స్వల్పకాలిక రూణాలు, రూ.5.09 కోట్ల దీర్ఘకాలిక రూణాలు అందజేశారు. ఈ సంవత్సరం వానాకాలం సీజన్లో మొత్తం మండలంలో సంఘం తరుపున దుద్దెనపల్లి, శివరాంపల్లె, రాయికల్, బొమ్మకల్, రాములపల్లె గ్రామాలలో మొత్తం అయిదు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ధాన్యం విక్రయానికి ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు తీసుకోవడంతో రైతులను బ్రోకర్ల ద్వారా మోసపోకుండా కాపాడినట్లయింది. ఈ వానాకాలం సీజన్లో మొత్తం సంఘం తరుపున 65వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా, ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సంఘానికి దాదాపుగా రూ. 25 లక్షల ఆదాయం సమకూరింది. సంఘం ద్వారా గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం ఎక్కువగా ధాన్యం కొనుగోలు చేయడంతో రైతులకు ఇబ్బందులు తప్పాయి. ఈ యాసంగి సీజన్లో 79 శాతం రుణాలు వసూలు చేసి రైతులకు కొత్త రుణాలు ఇస్తుండడంతో రైతులకు కొంత మేర ఉపసమనం కలుగుతుంది. సంఘంలో ఎలాంటి అవకతవకలు, అవినీతి జరుగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రైతుల సౌకర్యార్థం త్వరలో పెస్టిసైడ్స్, సీడ్స్ కూడా ప్రారంభించనున్నట్లు అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి తెలిపారు. అంతేగాక మక్కల కొనుగోలు కేంద్రాన్ని కూడా త్వరలో ప్రారంభించి రైతులను ఆదుకుంటామన్నారు.


ఎరువులు నిల్వ ఉన్న గిడ్డంగి

● అందరి సహకారంతో మరింత ముందుకు

తిరుపతిరెడ్డి, వెన్కేపల్లి-సైదాపూర్ సహకార సంఘం అధ్యక్షుడు



రైతులతో పాటు ప్రజాప్రతినిదులు, అధికారులు, డైరెక్టర్ల సహకారంతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి అభివృద్ధి చేస్తా. రైతులను అభివృద్ధి పరచడమే నాలక్ష్యం. రైతులకు సాధ్యమైనంత వరకు సంఘం ద్వారా అన్ని సౌకర్యాలు, సహాయసహకారాలు అందిస్తా. సంఘాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా.

అక్రమ అరెస్టులను నిరసిస్తూ
టీఎన్ఎస్ఎఫ్ నిరసన


నినాదాలు చేస్తున్న యూనియన్ నాయకులు

హుజూరాబాద్ టౌన్: కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న దీక్షకు మద్దతివ్వడానికి వెళుతున్న టీడీపీ శాసనసభా పక్షనేత రేవంత్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపిస్తూ గురువారం అంబేద్కర్ చౌరస్తా వద్ద టీఎన్ఎస్ఎఫ్ నాయకులు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి టేకుల శ్రావణ్ మాట్లాడుతూ విద్యార్థుల దీక్షకు వెళ్తున్నారనే సమాచారంతో టీడీపీ నాయకులను అర్థరాత్రి అరెస్టులు చేయడం దారుణమన్నారు. అమ్మాయిలను సైతం అరెస్టు చేయడం నీతిమాలిన చర్య అన్నారు. కార్యక్రమంలో పంజాల సాయిచరణ్, తిప్పారపు శివ, పెండ్యాల రాజేష్, చీకట్ల నిఖిల్, థామస్, సాహెల్ పాల్గొన్నారు.

'ఇసుక మాఫియాతో చేతులు కలిపిన ప్రభుత్వం'

హుజూరాబాద్: సిరిసిల్లలో కొంతకాలంగా మంత్రి అనుచరులు, బంధువర్గం ఇసుక మాఫియా ఆరాచాలకు అంతు లేకుండా పోయిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాజీపేట శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇసుక లారీల ప్రమాదాలకు పది రోజులకు ఒకరు చనిపోయినా, గాయాల పాలైనా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేయకపోగా వారికే వత్తాసు పలుకుతుండటంతో నేరేళ్ల, జిల్లెల, పోత్గల్ గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తునారన్నారు. మంత్రికి కేటీఆర్‌కు ఓట్లు వేసి గెలిపించిన పాపానికి చిత్రహింసలకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకు లు ఎడవెల్లి సంపత్‌రెడ్డి, కొలిపాక సమ్మయ్య, కోండ్ర నరేష్, ఎం డీ అమ్జదుల్లాఖాన్, తులసి లక్ష్మణమూర్తి, ఖాజా మోహినోద్దిన్, రఘపతి, శ్రీకాంత్, శ్రీనివాస్, రవితేజ, డేవిడ్‌లు పాల్గొన్నారు.

డిగ్రీ 'ద్వితీయ' ఫలితాల్లో వాగ్దేవి ప్రతిభ

హుజూరాబాద్ టౌన్: శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ప్రథమ, ద్వితీయ, రెండో సెమిస్టర్ ఫలితాలలో శ్రీవాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. బీఎస్సీ ఎంపీసీ లో భానుక సమత 10జీపీఏ, ఆర్ నాగరాణి 9.8జీపీఏ, జీ దీక్షిత 9.8జీపీఏ, ఎ స్వర్ణలత 9.8జీపీఏ, బీజడ్సీలో టి సుజాత 9.5జీపీఏ, కె వెన్నెల 9.36 జీపీఏ, జి అంజలి 9.34జీపీఏ, బీకాంలో ఎం నాగరాజ్ 9.5జీపీఏ, ఎండీ రేష్మ 9.3జీపీఏ, ఎం స్వాతిక 9.2 జీపీఏ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ రాముల కుమార్ తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ ఎనుగు మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు కొలిపాక రమేష్, కొండం శ్రీధర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు.

సంఘమిత్ర విద్యార్థినుల ప్రతిభ

జమ్మికుంట: శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన సెకండ్ సెమిస్టార్ పరీక్ష ఫలితాల్లో సంఘమిత్ర మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. ముష్కె మౌనిక బీఎస్సీ (ఎంపీసీఎస్) 10.10, బత్తిన సౌమ్య బీఎస్సీ (బీజడ్సీ) 9.84, గాజె మధురిమ బీఎస్సీ (ఎంపీసీ) 9.64, పోతుల పూజ, దబ్బెట ప్రీతి బికామ్ (సిఎ) 9.67, నేదురు స్వప్న బీఏ (ఎస్‌పీజే) 9.4శాతం మార్కులు సాధించారు. కళాశాల చైర్మన్ పుల్లూరి సంపత్‌రావు, కరస్పాండెంట్ చదువు రాజేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీరనాగిరెడ్డి, డైరెక్టర్లు కనుమండ్ల గణపతిలు విద్యార్థులను అభినందించారు.

'విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి..'

ఇల్లందకుంట: మోడల్ స్కూల్‌లో విద్యనభ్యసించే ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జమ్మికుంట రూరల్ సీఐ నారాయణ అన్నారు. గురువారం మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్‌ను ఆయన సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులను పాఠశాలలో ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణచారి, ఎస్ఐ నరేశ్, గ్రామసర్పంచ్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అదాలత్

ట్రాన్స్‌కో డీఈ తిరుపతి

హుజూరాబాద్ టౌన్: నేడు హుజూరాబాద్‌లోని కేసీ క్యాంపులో గల డీఈ కార్యాలయంలో ఉదయం 10.30గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నామని ట్రాన్స్‌కో డీఈ తిరుపతి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఈ కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చునని వీలైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని తెలిపారు. లోవోల్టేజీ, బిల్లుల హెచ్చుతగ్గులు వంటి తదితర సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చునన్నారు. డివిజన్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హుజూరాబాద్‌లో రూ. 2వేల నకిలీ నోట్



హుజూరాబాద్: హుజూరాబాద్‌లో నకిలీ నోట్ల చలామణి జోరుగా సాగుతోంది. గురువారం హుజూరాబాద్ ఎస్‌బీఐ బ్యాంక్‌లోకి ఓ ఖాతాదారుడు రూ. 2వేల నకిలీ నోట్‌ను తేగా బ్యాంక్ అధికారులు తిరస్కరించా రు. సదరు ఖాతాదారుడిని పిలిపించి హెచ్చరించారు. దీనికి సదరు ఖాతాదారుడు తనకు వేరే వ్యక్తి ఇచ్చా డని సమాధానం చెప్పాడు. దీంతో బ్యాంక్ అధికారులు రూ. 2వేల నోట్‌ను ఫేక్ నోట్‌గా రాసి ఇచ్చారు.

బైక్ దొంగ రిమాండ్

జమ్మికుంట: ద్విచక్ర వాహనం దొంగలించిన ఓ యువకుడిని పోలీస్‌లు గురువారం ఆరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పట్టణ సీఐ పింగిలి ప్రశాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన కంది రమేష్ అనే వ్యక్తి తన ఏపీ 15ఏడీ 6362 నంబర్ గల హీరోహోండా ద్విచక్ర వాహనాన్ని పట్టణంలోని పోస్టాఫీస్ సమీపంలో గల వాటర్ ట్యాంక్ వద్ద గత నెల 31న పార్క్ చేశాడు. పనులు ముగించుకోని తిరిగి వాటర్ ట్యాంక్ వద్దకు వచ్చే సరికి బైక్ కనిపించలేదు.

దీంతో రమేష్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. విచారణ సాగుతుండగానే.. పోలీసుల తనిఖీల్లో శాయంపేట గ్రామానికి చెందిన గడ్డం లక్ష్మణ్‌రావు అపహారణకు గురైన బైక్‌తో పట్టుబడ్డాడు. అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

కళ్లకు గంతలు కట్టుకుని కాంగ్రెస్ నాయకుల నిరసన


కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న నాయకులు

జమ్మికుంట: టీఆర్ఎస్ ప్రభుత్వానికి కళ్లు ఉండి ప్రజల బాధలు కనబడవు, చెవులు ఉండి ప్రజల సమస్యలు వినబడవు అంటూ జిల్లా అధికార ప్రతినిధి దేశిని కోటి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వినూత్న రీతిలో కళ్లకు నల్ల గంతలు కట్టుకొని స్థానిక గాంధీ చౌరస్తాలో నిరసన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ కళ్లకు నల్ల గంతలు కట్టిన చిత్రపటంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకే నేరేళ్లలో ఎస్పీ రెచ్చిపోయారని తెలిపారు. ఇటువంటి పాలన తాము ఎన్నడు చూడలేదన్నారు. నేరేళ్ల బాధిత కుటుంబాలను మంత్రి కేటీఆర్ ఒక్క సారి అయిన పరామర్శించకపోవడం బాధకరమన్నారు. ఆ ఘటన మరువక ముందే ఓ దళితుడిపై నుంచి ఇసుక లారీ పోవడం మృత్యువాత పడ్డాడని తెలిపారు. ఇంత ఆరాచక పాలన ఏ రాష్ట్రంలో ఉండదని విమర్శించారు. కేటీఆర్ వెంటనే రాజినామ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు జిల్లెల తిరుపతిరెడ్డి, పర్లపల్లి రమేష్, శ్రీపతి నరేష్, పత్తి కృష్ణారెడ్డి, సాయిని రవి, సుంకరి రమేష్, పాతకాల రమేష్, అంబాల రాజు, గౌస్, వెంకటేష్ పాల్గొన్నారు.

జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలి

హుజూరాబాద్: జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని టీవీవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్రీధర్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ కరీంనగర్‌లో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తానని 2013లో హామీ ఇచ్చి 20ఎకరాలు కేటాయించారన్నారు. ఇప్పుడు కళాశాలను ఏర్పాటు చేయట్లేదన్నారు. మంజూరు చేయకపోవడానికి అనర్హతలను తెలుపాలన్నారు. పొన్నం చేపట్టబోయే దీక్షకు తన మద్దతుంటుందన్నారు.

10వ విడత సామాజిక తనిఖీ నివేదిక

హుజూరాబాద్ టౌన్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం 10వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక గురువారం జరిగింది. ఆగస్టు 1, 2016 నుంచి మే 31, 2017 వరకు రూ. కోటి 69లక్షల విలువైన పనుల తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా డీఆర్‌డీవో వెంకటేశ్వర్‌రావు ప్రతి గ్రామానికి సంబంధించిన పూర్తి వివరాలను రిసోర్స్ పర్సన్లు తెలిపిన వివరాలను సరిచూసుకున్నారు. మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మస్టర్లు సరిగా వేయని, రిజిష్టర్లు సరిగా నిర్వహించకపోవడం, పని దినాలను సక్రమంగా రాయకపోవడం, చెల్లింపులు సరిగా చేయకపోవడం వంటి వాటిపై ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, కం ప్యూటర్ ఆపరేటర్లకు జరిమానా విధించారు. నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ విజిలెన్స్ అధికారి శ్రీనివాసచారి, ఏపీడీ రాంరెడ్డి, సీనియర్ క్వాలిటీకంట్రోల్ అధికారి రాందాస్, జూనియర్ క్వాలిటీకంట్రోల్ అధికారి రాజమౌళి ఎంపీడీవో ఉషశ్రీ, ఇన్‌చార్జి ఏపీవో ఎస్ లక్ష్మణ్, ఎస్సార్పీలు గీత, రంజిత్ పాల్గొన్నారు.



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

బల్దియా వాణిజ్య సముదాయాలకు టెండర్లు నిర్వహించాలి

కరీంనగర్ టౌన్: నగరంలోని పాస్‌పోర్టు కార్యాలయం వద్ద ఉన్న బల్దియా అద్దె దుకాణాలకు నిబంధనల ప్రకారం కేటాయించి రిజర్వేషన్ పద్ధతిలో వెంటనే టెండర్లు నిర్వహించాలని తెలంగాణ బహుజన్ సేన అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గొర్రె సంపత్‌కుమార్ కోరారు. ఈ మేరకు గురువారంఆయన కమిషనర్ శశాంకను కలిసి వినతిపత్రం సమర్పించారు. నాలుగేళ్ల గడుస్తున్న టెండర్లు నిర్వహించకపోవడంతో ఏటామూడు లక్షలచొప్పున నాలుగు సంవత్సరాలలో 12లక్షల ఆదాయం బల్దియా నష్టపోయిందని, అద్దెకిస్తే బల్దియాకు ఆదాయం వస్తుందన్నారు.

దేశానికి → అంతర్జాతీయ

క్రీడాకారులనందించిన ఘనత జిల్లాదే

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- ఎంపీ చిత్రపటానికి క్షీరాభిషేకం
- కేక్ కట్‌చేసి సంబరాలు

కరీంనగర్ స్పోర్ట్స్: దేశానికి అంతర్జాతీయ క్రీడాకారులను అందించిన ఘనత మన జిల్లాదని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. జిల్లా యువజన, క్రీడాశాఖ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కరీంనగర్‌కు 7 కోట్ల రూపాయలతో సింథటిక్ ట్రాక్‌ను మంజూరీ చేయించిన కరీంనగర్ ఎంపీ బివినోద్‌కుమార్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై భారీ కేక్‌ను కట్‌చేసి, ఎంపీ వినోద్ కుమార్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు అథ్లెటిక్స్‌లో రాణించాలనే గొప్ప తలంపుతో, అథ్లెటిక్స్‌లో అంతర్జాతీయ క్రీడాకారులుగా రాణించాలని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్‌ను ఎంపీ ఏర్పాటు చేయించారన్నారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నందెల్లి మహిపాల్ మాట్లాడుతూ జిల్లాకు సింథటిక్ అథ్లెటిక్స్‌ట్రాక్‌ను మంజూరు చేయించిన ఎంపీకి అన్ని క్రీడా సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. స్టేడియంలో ట్రాక్ ఏర్పాటుతో మున్ముందు జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల నిర్వహణకు అవకాశంఉంటుందన్నారు. సింథటిక్ ట్రాక్ లేకపోవడంతో అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయికి మాత్రమే వెళ్లగలి గామన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ రవీందర్‌సింగ్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్, డీవైఎస్‌వో జి అశోక్ కుమార్, కార్పొరేటర్లు బండారి వేణు, వై సునీల్‌రావు, కె రవీందర్‌గౌడ్, రవీందర్, లింగయ్య, టీఆర్‌ఎస్ నాయకులు చల్ల హరిశంకర్, ఎడ్ల అశోక్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతిరావు, సభ్యులు కడారి రవి, బి రాజగోపాల్, హరికిషన్, బాబు శ్రీనివాస్, నటరాజ రవి, కె సమ్మయ్య, జగ్గు, రమ్ము, డబ్బు, జిల్లా ఒలంపిక్ సంఘ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, టిరమేశ్ రెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు వైమహేందర్‌రావు, సిహెచ్ సంపత్‌రావు, నీలం లక్ష్మన్, గౌరు రాజిరెడ్డి, అంతడ్పుల శ్రీనివాస్, ఎండీ వలీ పాష, యూనిస్ పాష, ఎం సమ్మిరెడ్డి, సీహెచ్ తిరుపతిరెడ్డి, ఎన్‌సిద్ధారెడ్డిలతో పాటు క్రీడాపాఠశాల విద్యార్థులు కోచ్‌లు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్, తదితరులు

● ఆకట్టుకున్న ఎంపీ మాస్కులు...

ఈ సందర్భంగా ప్రాంతీయ క్రీడా పాఠవాల విద్యార్థులు ఎంపీ వినోద్ కుమార్ ముఖం వలె తయారు చేసిన మాస్కులను ధరించి అలరించారు.

ఎంపీ వినోద్‌కుమార్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

కొత్తపల్లి: మండలంలోని రేకుర్తి గ్రామంలో జగిత్యాల ప్రధాన రహదారి అంబేద్కర్ విగ్రహం వద్ద సర్పంచ్ నందెల్లి పద్మ ప్రకాష్ ఆధ్వర్యంలో ఎంపీ వినోద్‌కుమార్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్‌ల సంఘం గౌరవ అధ్యక్షుడు నందెల్లి ప్రకాష్ మాట్లాడుతూఅంబేద్కర్ స్టేడియంలో అథ్లెటిక్ ట్రాక్‌ను సింథటిక్ ట్రాక్‌గా ఏర్పాటు చేయడానికి రూ. 7కోట్లు మంజూరు చేయడంలో విశేష కృషి చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్, గడ్డం అంజలి శ్రీరాములు, దావ వాణి కమల మనోహర్, సాగర్, ఎంపీటీసీ శేఖర్, రాచకొండ నరేష్, రహీం, రమేష్, పవన్, నర్సయ్య, షెఫీ పాల్గొన్నారు.

సింథటిక్ ట్రాక్ ఏర్పాటుపై స్వీట్ల పంపిణీ...

గణేశ్‌నగర్: కరీంనగర్‌లో సింథటిక్ ట్రాక్ ఏర్పాటుపై కేంద్రం అనుమతి ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ శ్రీ శాతవాహన యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండేటి శ్రీనాథ్ ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ ఏరియాలో స్వీట్లు పంపిణీ చేశారు.

ఈకార్యక్రమంలో యువ జన సంఘాల సమితి నియోజకవర్గ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, అసోసియేషన్ నాయకులు జె రాజు, టి రాజు, రవి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.


ఎంపీ వినోద్ మాస్కులు ధరించిన విద్యార్థులు


స్వీట్లు పంపిణీ చేస్తున్న శాతవాహన యూత్ సభ్యులు


క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ వాసాల రమేష్

బీజేపీ ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌చార్జిగా శ్రీనివాస్‌గౌడ్ నియామకం


శ్రీనివాస్‌గౌడ్

కరీంనగర్ రూరల్: బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, కరీంనగర్ జోనల్ ఇన్‌చార్జిగా మండలంలోని మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్‌ను నియమిస్తూ గురువారం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాటం నరసింహయాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోబూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేస్తామని తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలను తెలిపారు. ఆయన నియామకం పట్ల మొగ్దుంపూర్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఆదర్శ టీవీఎస్ మెగాలోన్ ఎక్ఛేంజ్ మేళా

సుభాష్‌నగర్: నగరంలోని ఆదర్శ టీవీఎస్ షోరూం నిర్వాహకులు గురువారం మెగాలోన్, ఎంక్ఛేంజ్ మేళాను ప్రారంభించారు. ఈ మేళాలో టీవీఎస్ వాహనాల ప్రదర్శన అమ్మకాలు జరిపారు. ఇతర కంపెనీ వాహనాలు ఏవైనా మేళాలో ఎక్ఛేంజ్ చేసుకొని నూతన వాహనం కొనుగోలు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. వాహన కొనుగోలుపై 2500 రూపాయల ఎక్ఛేంజ్ బోనస్ పొందవచ్చని పేర్కొన్నారు. 9,999 రూపాయల అతితక్కువ డౌన్ పేమెంట్‌తో టీవీఎస్ జూపిటర్ వాహనాన్ని కొనుగోలు చేయవచ్చన్నారు. అన్నిరకాల టీవీఎస్ వాహనాలకు 3.99 శాతం వడ్డీ రేటుతో రుణ సౌకర్యం కలదని పేర్కొన్నారు. శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని టీవీఎస్ స్కూటీపై ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నామన్నారు. ఈ మేళా శనివారం వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ బి సత్యనారాయణగౌడ్, డైరెక్టర్ జి సత్యనారాయణగౌడ్, ప్రాంతీయ మేనేజర్ రాహుల్, మేనేజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఫేస్‌బుక్‌లో అభ్యంతకర పోస్టింగ్‌లపై ఫిర్యాదు


సీఐ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేస్తున్న గుడికందుల సత్యం

కరీంనగర్ క్రైం : సామాజిక మాధ్యమం అయిన 'ఫేస్‌బుక్' లో ఇటీవల కొందరు కానిస్టేబుళ్లు విద్యార్థినిలు, మీడియాపై అభ్యంకరంగా వ్యాఖ్యలు చేస్తూ పోస్టింగ్‌లు చేశారని సామాజిక కార్యకర్త గుడికందుల సత్యం గురువారం కరీంనగర్ ఒకటవ ఠాణా సిఐ తుల శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశాడు.విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఇటీవల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థినిలు కలెక్టరేట్ ఎదుటధర్నాచేయగా దీనిపై కొందరు కానిస్టేబుళ్లు అభ్యంతకరమైన వ్యాఖ్యలతో ఫేస్‌బుక్‌లో పోస్టుచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ కానిస్టేబుళ్లను గుర్తించిచర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు చర్యలు తీసుకోనున్నట్లు సీఐ తెలిపారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని యదావిధిగా కొనసాగించాలి

- ఎమ్మెల్యేకు విన్నవించిన మండల సర్పంచ్‌లు

కొత్తపల్లి: భూముల రిజిస్ట్రేషన్‌లు, ఇతర రిజిస్ట్రేషన్‌లు చేయించుకోవడానికి గంగాధర మండలంలోకి వెళ్ళడానికి రైతులకు లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రిజిస్ట్రేషన్ కార్యాలయాన్నియదావిదిగా ఉన్నప్రాంతంలోనే కొనసాగించేలా కృషి చేయాలని మండల సర్పంచ్‌లు ఎమ్మెల్యేను కలిసి విన్నవించారు. గతంలో కరీంనగర్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని గంగాధరకు తరలించడంపై తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయం కరీంనగర్‌లోనే కానసాగించేందుకు తనవంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వాసాల రమేష్, సర్పంచ్‌లు నందెల్లి పద్మప్రకాష్, కాసారపుశ్రీనివాస్, జంగిలి సాగర్, కమలమనోహర్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు వివరాలు నమోదు చేసుకోవాలి

సుభాష్‌నగర్: గర్భిణులు తమ వివరాలను అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేశ్ అన్నారు. గురువారం కాళేశ్వరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వావిలాలపల్లిలోని 1, 2, 3 అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ నీలిమ మాట్లాడుతూ ముర్రుపాలు బిడ్డకు పట్టించాలని, అవి జీవితాంతం మేలు చేస్తాయన్నారు. ముర్రుపాలలో రోగనిరోధక శక్తి ఉంటుందన్నారు. ఎలాంటి అపోహలు నమ్మకుండా పుట్టిన బిడ్డకు అరగంటలోపు పాలు పట్టించాలని సూచించారు. క్లబ్ అధ్యక్షురాలు మునిపల్లి ఫణీత మాట్లాడుతూ శిశువు ఆరోగ్యానికి తల్లిపాలేమేలని, ఆవిషయాన్ని ఎన్నో పరిశోధనలు రుజువు చేశాయన్నారు. తల్లిపాలల్లో ఉండే లాక్టోజ్, నాణ్యమైన ప్రోటీన్ల వల్ల బిడ్డ ఎదుగుదలతోపాటు కాల్షియం నిల్వలు పెరుగుతాయన్నారు. అంతేకాకుండా డయేరియా, నిమోనియాలాంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడుతాయన్నారు.


మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేశ్

ఈ సందర్భంగా పండ్లు, ఫీడింగ్ పిల్లోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, కార్పొరేటర్లు బండారి వేణు, బోనాల శ్రీకాంత్, కరీంనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిట్టుమల్ల శ్రీనివాస్, ఎరవెల్లి శంకర్, బూర్ల రాధ, అజయ్, రమ, అంగన్‌వాడి సూపర్‌వైజర్ శ్రీమతి, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

ఈజీఎస్ నుంచి ఏపీఎం సహా ముగ్గురి తొలగింపు

గంగాధర: మండల కేంద్రంలోని ఈజీఎస్ ఏపీ ఎంతో సహా ముగ్గురు సిబ్బందిని తొలగిస్తూ గురువారం డీఆర్‌డీఏ పీడీ నుంచా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈజీఎస్‌లో ఏపీఎంగా పని చేసిన డి శ్రీనివాస్, టెక్నీషియన్ అసిస్టెంట్ బీ చంద్రమౌళి, కంప్యూటర్ ఆపరేటర్ వీ సుజాత, క్షేత్రస్థాయి సహాకుడు మహేందర్ వర్మలు కుమ్మక్కై గంగాధర చెరువులో మట్టి తీసినట్టు చూపి రికార్డులు లేకుండానే సుమారు లక్షా 73 వేల పైచిలుకు రూపాయలను స్వాహా చేసినట్టు ఎంపీటీసీ సభ్యులు చేసిన ఫిర్యాదుపై సస్పెండ్ చేశారు. అయితే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపిన డీఆర్‌డీఏ అధికారులు అవినీతి నిరూపణ కావడంతో వారిని ఈజీఎస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులను జారీ చేశారని ఎంపీడీవో అలుగోజు కుమారస్వామి తెలిపారు.

ఇంటింటికీ తాగునీరు అందిస్తాం

● ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

గన్నేరువరం: మండలంలోని అన్ని గ్రామాలకు ఆరు నెలల లోపు ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా సురక్షిత తాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. మండలంలోని చీమలకుంటపల్లి, జంగపల్లి, బాండ్లపల్లి, గోపాల్‌పూర్, హన్మాజిపల్లి స్టేజి వద్ద మిషన్ భగీరథ పథకం వాటర్ ట్యాంకుల నర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించడమే ధ్యేయంగా పనులు చేస్తున్నామని తెలిపారు.

● కాలువల ద్వారా సాగునీరు..

మిడ్ మానేరు నుంచి కాలువల ద్వారా మండలంలోని భూములకు సాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే పనులు నడుస్తున్నాయన్నారు. వరద కాలువ కోసం మిగిలిన భూసేకరణ పూర్తయ్యేలా చూడాలని ఆర్డీవో రాజాగౌడ్‌కు సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, ఆర్డీవో బుర్ర రాజాగౌడ్, ఎంపీపీ ఒగ్గు దామోదర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల మల్లారెడ్డి, తహసీల్దార్ జె జయంత్, సంతోష్, మాడుగుల రవీందర్‌రెడ్డి, కుసుంబ నవీనా, హన్మాసు నర్సవ్వ, కాంతాల విక్రంరెడ్డి, అలువాల కోటి, చంద్రారెడ్డి, లింగాల రజిత, హన్మండ్ల మల్లేశం, మాధవరెడ్డి, గువ్వ వీరయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వీరబ్రహ్మయ్య, ఎస్ఐ బిల్లా కోటేశ్వర్, బూర తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.




హన్మాజిపల్లిలో భూమి పూజ చేస్తున్న ఎమ్మెలల్యే, శ్రీనివాస్‌నగర్‌లో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న రసమయి

● గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన..

మానకొండూర్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో గురువారం అంగన్‌వాడీ నూతన భవనంతో పాటు, సీసీరోడ్డు, స్మశానవాటిక నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్లు, స్మశానవాటికలు, గొర్రెల పాకల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎరుకల భాగ్య, రంగపేట సర్పంచ్ రుద్రవరం శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ మల్లగల్ల నగేష్, తహసీల్దార్ కేవీ మహేందర్, ఈవోపీఆర్‌డీ దేవదాస్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పారునంది కిషన్, నాయకులు విజయభాస్కర్ రెడ్డి, గోపు ఈశ్వర్ రెడ్డి, రామంచ గోపాల్ రెడ్డి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ఆరెల్లి గోపాల్, లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

● ఎమ్మెల్యేకు సన్మానం..

తిమ్మాపూర్: మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలోని గౌడ సంఘం నాయకులు అల్గునూర్‌లోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను ఘనంగా సన్మానించారు. ముంజంపల్లిలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.12 లక్షల నిధులు మంజూరు చేశారు. అందుకు గీత కార్మికులు ఎమ్మెల్యేకు శాలువా, పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

హాక్ ఐ యాప్‌తో అమ్మాయిలకు రక్షణ

● సీఐ శ్రీనివాస్‌రెడ్డి



పాటలు పాడుతున్న పోలీసు కళా బృందం

తిమ్మాపూర్: ప్రమాదంలో ఉన్నప్పుడు అమ్మాయిలు హాక్ ఐ యాప్ ద్వారా రక్షణ పొందవచ్చని కరీంనగర్ మహిళా రూరల్ సర్కిల్ ఇన్‌సెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో షీటీం, పోలీసు కళా బృందం వారి ఆధ్వర్యంలో విద్యార్థినులకు హాక్ ఐ అనే మొబైల్ అప్లికేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మాపూర్ రూరల్ సీఐ కరుణాకర్‌రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు గర్వించే లాగా బతకాలని విద్యార్థినులకు సూచించారు. కరీంనగర్‌లో ఉన్న షీటీమ్స్‌ను సీఎం కేసీఆర్ అభినందించారని తెలిపారు. షీటీమ్స్ మహిళలకు అన్నివేళలా అందుబాటులో ఉంటాయని వాటి సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ఎల్ఎండీ ఎస్సై కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ పిల్లలు మంచి పొజిషన్‌లో ఉంటే తల్లిదండ్రులు సంతోషిస్తారని తెలిపారు. పోలీసు కళా బృందం ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

గన్నేరువరం: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్ష వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తే మెడికల్ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఆగస్టు 5న జరిగే ఆమరణ దీక్షకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తీగల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంప వెంకన్న, కటుకం తిరుపతి, చిట్కూరి అనంత రెడ్డి, సంగు దేవయ్య, సర్పంచ్ గొంటి సంతోష్, గూడూరి సురేష్, గొల్లపల్లి అంజయ్య, ముత్యం అంజయ్య, సురేష్, సతీష్, అనిల్, ప్రశాంత్, ఉల్లి అన్వేష్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో పరిశీలన

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట, పారువెల్లి, యస్వాడ, గోపాల్‌పూర్ గ్రామాల్లో రైతుల భూముల రికార్డుల సవరణ కార్యక్రమాన్ని గురువారం రెవెన్యూ డివిజనల్ అధికారి బి రాజాగౌడ్ పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు రోజూ గ్రామాల్లో పర్యటిస్తూ భూమి రికార్డులను పారదర్శకంగా ఉండేటట్లు చూడాలన్నారు. రైతుల భూముల మోకాపైకి వెళ్లి సర్వే నంబర్ల వారీగా రికార్డులను చూసి పేరు మార్పులు, విస్తీర్ణం సరి చేయాలన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి రక్షించే బాధ్యత స్థానికంగా ఉండే వీఆర్వోలదే అన్నారు. నకిలీ పాసు పుస్తకాలు ఉన్నా గుర్తించాలన్నారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని ఏ రైతుకు ఎంత భూమి ఉందో గుర్తించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె జయంత్, డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ కమ్రోద్దీన్, గిరిదావర్ గడ్డం శంకరయ్య, వీఆర్ఓలు చంద్రశేఖర్, రవిచంద్ర, రాణి, రత్నయ్య, రైతులు పాల్గొన్నారు.

నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

● ఎస్సై ఇంద్రసేనారెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సై ఇంద్రసేనారెడ్డి

మానకొండూర్: ఈ నెల 25 నుంచి జరిగే గణేష్ నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని స్థానిక ఎస్సై ఇంద్రసేనారెడ్డి పిలునిచ్చారు. స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో గురువారం గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రోత్సవాలలో గొడవలు పడకుండా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. తొమ్మదిరోజుల పాటు గ్రామస్థులకు ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. మండపాల ఏర్పాటు, విద్యుత్, మైక్‌సెట్టింగ్, నిర్వహణ కమిటీ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి మడుపు శ్యాంసుందర్, మాజీ ఎంపీపీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్, మానకొండూర్, మద్దికుంట ఉపసర్పంచ్‌లు బొల్లం వెంకట్‌స్వామి, మల్యాల తిరుపతి, ఏరుకొండ సంపత్, వివిధగ్రామాల నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మాపూర్: గణేశ్ నవరాత్రి ఉత్సవాలపై ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్‌లో తిమ్మాపూర్ రూరల్ సీఐ కమలాకర్‌రావు, ఎస్సై కృష్ణారెడ్డిలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ కమలాకర్ మండపాల నిర్వాహకులను పోలీసుస్టేషన్‌కు పిలిపించి సూచనలు, సలహాలను ఇచ్చారు. మండపాలు ఏర్పాటు చేసే వారు 8 పాయింట్లతో కూడిన దరఖాస్తు నింపి ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తు దారే మండపం వద్ద ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాలని చెప్పారు. బాణసంచా పెల్చుకూడదని ప్రజలకు ఇబ్బంది కలిగే ఏ పనులు చేయకూడదని ఆదేశించారు. డీజేలకు అనుమతి లేదన్నారు. గణేశ్ మండపాల్లో షాట్‌సర్క్యూట్ జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

అభివృద్ధి పనులపై ప్రభుత్వ విప్ ఆరా

చిగురుమామిడి: మండలంలోని రేకొండలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయని సర్పంచ్ మామిడి అంజయ్యను ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్ అడిగి తెలుసుకున్నారు. ఈశ్వర్‌కు డ్రైవర్‌గా పని చేసే పిట్టల వెంకటగిరి అనే వ్యక్తి తండ్రి ఇటీవల మృతి చెందాడు. అతడి ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం డ్రైవర్‌కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణమాచారి, రాజేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, రాజేశంల తదితరులు ఉన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి

శంకరపట్నం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పేదలకు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గురువారం ఆయన మొలంగూర్ గ్రామ శివారులోని ఓ రైస్‌మిల్లులో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 5న శంకరపట్నంలో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. సమావేశానికి జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి, అయిలయ్య, మాడ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న నాయకులు

చిగురుమామిడి: ఎస్సీ వర్గీకరణను డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాలో హుస్నాబాద్ నియోజకవర్గ మాదిగ జేఏసీ, ఓయూ జేఏసీ చైర్మన్ బోయిని మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో దాదాపు 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నాలుగు రోజులు పాటు నిర్వహించనున్న ధర్నాలో తమదైన శైలిలో నిరసన ఆందోళనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ధర్నాలో శ్రీనివాస్, సదయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాల వారోత్సవాలు

తిమ్మాపూర్: మండలంలోని మహిళా ప్రాంగణంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ ఎంపీపీ బూడిద ప్రేమలత, జడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు సాధ్యమైనంత వరకు సిజరిన్ ఆపరేషన్లుకు ప్రోత్సహించవద్దని, సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల ప్రిన్సిపాల్ సుధారాణి మాట్లాడుతూ 53 శాతం మహిళలు అయిరన్ పోలిక్ మాత్రమే వేసుకుంటున్నారని దీంతో శారీరక, మానసిక లోపాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ, వైస్ ఎంపీపీ డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్, ఎంపీడీవో పవన్ కుమార్, సీడీపీవో సబిత, పర్లపల్లి ఎంపీటీసీ విజయలక్ష్మి, టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు చిందం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో సయోనారా

తిమ్మాపూర్: శ్రీచైతన్యలో ఎంబీఏ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం సయోనారాను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రమశిక్షణతో కూడిన జీవన శైలి ద్వారా విద్యార్థులకు బంగారు భవిష్యత్తు లభిస్తుందన్నారు. గ త విద్యా సంవత్సరం అకాడమిక్ ఎక్సలెన్స్ ప్రదర్శించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ బుర్ర మధుసూధన్‌రెడ్డి, కర్ర నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ నీలిమ, అధ్యాపకులు డాక్టర్ కళ్యాణి, ఉదయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రశంస పత్రాలను అందజేస్తున్న ముద్దసాని లక్ష్మారెడ్డి

ఇసుక మాఫియా గుప్పిట్లో రాష్ట్ర ప్రభుత్వం

బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి పి మురళీధర్‌రావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు

కరీంనగర్ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ఇసుకమాఫియా గుప్పిట్లో పాలనసాగిస్తుందని, పేదలు, బలహీనవర్గాల ప్రజలకు సీఎం అండగా నిలవాల్సిందిపోయి నిర్లక్ష్యంగా మాట్లాడటం ఊహించలేదని బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి పి మురళీధర్‌రావు విమర్శించారు. కరీంనగర్‌లోని శ్రీనివాసస్టార్ హోటల్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేరెళ్ల ఘటనపై టీఆర్ఎస్ ప్రభుత్వం మొడివైఖరి, అహంకారపూరితమై, మాఫియా వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ తప్పుడు చర్యలపై ప్రజల ముందు నిజాయితీగా క్షమాపణలు కోరాలన్నారు. బాధితులు చట్టం, రాజకీయాలు తెలియని అమాయకులను పోలీసులు 4 రోజులు తీవ్ర చిత్రహింసలకు గురి చేశారని ఘటనకు బాధ్యులను శిక్షించాల్సిందేనన్నారు. ఇసుక మాఫియా గుప్పిట్లో నుంచి ప్రభుత్వం బయటకు రాలేకపోతోందన్నారు. సిరిసిల్ల జిల్లా మంత్రి ఇప్పటి వరకు ఆబాధితులను పరామర్శిచకపోవటం విచారకరమన్నారు. బాధితలు పక్షాన నిలబడి న్యాయం కోసం బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. ఖమ్మంలో గిట్టుబాటుధర అడిగిన రైతులకు బేడీలు వేయటం, నేరెళ్ళలో ఇసుకఅక్రమ రవాణాను అడ్డుకున్న 8 మందిని చిత్రహింసలకు గురి చేయటం ప్రశ్నించేవారిని అణచివేస్తున్నట్లు స్పష్టమవుతందన్నారు. ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ వేగంగా స్పందించిందని, తొందరగా నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం మూడేళ్లు గడిచినా నిజాం వ్యతిరేక ఉద్యమం, అమరవీరులను గుర్తించటంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించటం అవమానంగా భావిస్తున్నామని అన్నారు. నవీన భారత్ నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా సంకల్ప్ పర్వం కార్యక్రమం చేపట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారన్నారు. ఆంగ్లేయుల సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నాయకత్వంలో 1942లో భారత్ చోడో(క్విట్ఇండియా మూమెంట్)ఉద్యమం ప్రారంభమైందని, 2017 ఆగస్టు 9కి 75 సంవత్సరాలు పూర్తికావస్తున్న సందర్భంగా సంకల్ప్ పర్వం కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేపట్టినట్లు తెలిపారు. 1942లో క్విట్ఇండియా మూమెంట్‌తో 1947లో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, ఈ 5 ఏళ్ల కాలం 2017 నుంచి 2022 ఆగస్టు 9 వరకు సంకల్ప్‌పర్వం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ కార్యదర్శి పి సుగుణాకర్‌రావు, జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కటకం సునీల్‌రావు, లింగంపల్లి శంకర్, కన్నబోయిన ఓదెలు, నాగేశ్వర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, సుంకపాక విద్యాసాగర్, సిరికొండ శ్రీధర్‌రావు, కొట్టె మురళి తదితరులు పాల్గొన్నారు.

'పొన్నం దీక్షకు అనుమతి లేదు'

కరీంనగర్ క్రైం: కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ ఈ నెల 5 నుంచి జరప తలపెట్టిన ఆమరణ నిరాహర దీక్షకు ఎలాంటి అనుమతి లేదని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్‌లో వైద్య కళాశాల ఏర్పాటు కోసం కరీంనగర్‌లోని ఇందిరాచౌక్‌లో పొన్నం ప్రభాకర్ ఆమరణ దీక్ష చేస్తుండడంతో శాంతి భద్రతల దృష్ట్యా అనుమతిని నిరాకరించామని తెలిపారు. పొన్నం ప్రభాకర్ దీక్ష వల్ల శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. దీక్ష కోసం ఎంపిక చేసిన ఇందిరాచౌక్ ప్రాంతం నుంచి నిత్యం వేలాది మంది ప్రయాణీకులు, వాహనాలకు అంతరాయం కలిగే అవకాశం ఉండడంతో అంతరాయం ఉందని పేర్కొన్నారు. సంఘ విద్రోహ శక్తులు ఇలాంటి కార్యక్రమాలను ఆసరగా చేసుకొని విధ్వంసాలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమానికి పాఠశాలలు, కళాశాలల నుంచి విద్యార్థులను తరలించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. అనుమతి లేని కార్యక్రమాలకు విద్యార్థులను తరలించే కళాశాలు, పాఠశాలల యజమాన్యంపై జువైనల్ జస్టిస్ సెక్షన్ 75, 83, ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనుమతి లేని కార్యక్రమాలకు హాజరై నేరాలలో భాగస్వాములైన యువతకు ఉద్యోగం, పాస్‌పోర్టు లభించక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని తెలిపారు.

దీక్షా సమయం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

నిర్ణీత గడువుకంటే ఆరు నెలలో, ఏడాది ముందుగానో ఎన్నికలు జరగడం ఖాయమని అంచనా వేస్తున్న రాజకీయ పక్షాలు అప్పుడే అందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రజా సమస్యలపై ఆందోళనలకు రూపకల్పన చేస్తున్నాయి. అధికార పక్షాన్ని ఇరుకున బెట్టే అవకాశమున్న ఏ అంశాన్ని ఏ సంఘటనను వదులుకోకుండా ఉద్యమాలుగా మలచి వీధుల్లోకి రావాలని భావిస్తూ తమ శ్రేణులను అందుకు సిద్ధం చేస్తున్నాయి. విపక్ష కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఈ విషయంలో కొంచెం దూకుడుగా వ్యవహరిస్తూ రాజకీయవేడిని రగిలిస్తు న్నాయి. సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటనను బీజేపీ, ఇటు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ప్ర జాఫ్రంట్, దళిత ప్రజా సంఘాలు అధికార టీఆర్ ఎస్‌కు వ్యతిరేకంగా 15 రోజులపాటు ఉద్యమాలతో, పర్యటనలతో అట్టుడికించి ఆ పక్షాన్ని డిఫెన్స్‌లో పడ వేశాయి. జిల్లా నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా, ఆ రవాణా వెనుక ఉన్న శక్తులు అధికార పార్టీకి చెందినవారేనని ఆరోపించి టీఆర్ఎస్‌ను ఇర కాటంలో పడవేశాయి.

● వైద్య కళశాల కోసం 'పొన్నం' నిరవధిక దీక్ష

ఆ విషయం మర్చిపోకముందే కాంగ్రెస్ పార్టీ జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల నెలకొల్పుతామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నది. ప్రధానంగా కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఈ వైద్య కళాశాల స్థాపనకు ప్రభుత్వం వెంటనే ఎన్‌వోసీ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆమరణ దీక్షకు పూనుకుంటానని పలుమార్లు ప్రకటించి చివరకు ఈ నెల 5న అందుకు ముహూర్తాన్ని ప్రకటించారు. ఇప్పటికైతే పోలీసులు నిరవధిక నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వలేదు. అయినా దీక్ష చేపట్టడానికే పొన్నం ప్రభాకర్ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో నెలకొల్పుతామని హామీ ఇచ్చిన లెదర్‌పార్కు తరలిపోయిందని, ఐటీ పార్కుకు స్థలం కేటాయించినా ప్రభుత్వం పార్కు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్‌తో పాటు ఇతర రాజకీయ పక్షాలు కూడా ఆరోపిస్తున్నాయి. ఈ డిమాండ్లతో ఆందోళన చేపట్టాలని కూడా వ్యూహం రూపొం దిస్తున్నాయి.

● ప్రభుత్వ వైద్య కళాశాల నేపథ్యం..

రాష్ట్ర విభజనకు పూర్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ప్రస్తుత సీఎం కేసీఆర్ కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. తెలంగాణకు రూపాయి కూడా విడుదల చేయం ఏం చేస్తారో చేసుకోండంటూ బహిరంగంగానే వ్యాఖ్యానించిన కిరణ్ కుమార్‌రెడ్డి ఇచ్చిన హామీని అంతగా ఎవరు విశ్వసించకపోయినా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తన హామీని తప్పక నిలబెట్టుకుం టారని అందరు భావించారు. ఏడాది, రెండు, మూడేళ్లు గడిచి నా ఇక్కడ ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేసే వి షయంలో ఏ చర్యా లేకపోవడంతోపాటు పక్కనే ఉన్న సిద్దిపేట జిల్లాలో కళాశాల ఏర్పాటును



పొన్నం ప్రభాకర్

ప్రకటించారు. పన్నెండు రోజుల్లోనే ఎన్‌వోసీ జారీ చేసి 700 కోట్ల రూపాయలు వెచ్చిం చేందుకు పరిపాలనా అనుమతిని ఇచ్చారు. ఆ తర్వాత ప్రిన్సిపాల్‌ను నియమించి పాక్షిక అటానమస్ స్థాయిని కూడా కాలేజీకి కల్పించారు. ఇంత జరుగుతున్నా కరీంనగర్ కళాశాల విషయం మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉన్నది. జిల్లాల విభజన తర్వాత పూర్వ వైభవాన్ని కోల్పోయిన కరీంనగర్ జిల్లా ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్న వైనాన్ని గుర్తించిన జిల్లా మంత్రి, ఎంపీలు జిల్లాను విద్యా, వైద్య రంగాలకు, ఐటీ, టూరిజం రంగాలకు హబ్‌గా మారుస్తామని దీంతో కరీంనగర్‌లో సరికొత్త అభివృద్ధి సాకారమవుతుందని చెప్పారు. వైద్య కళాశాల ఏర్పాటు ప్రశ్నార్థకంగా మారడంతో ప్రజలు ఇప్పుడు ఆ మాటలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు.

● 20 ఎకరాల స్థలం కేటాయింపు

రాష్ట్రం ఏర్పడక ముందు 2012 ఏప్రిల్ 27న జిల్లాలోని వంగర గ్రామంలో 'అమ్మ హస్తం' పథకం ప్రారంభిస్తూ అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాలను, హుస్నాబాద్ లో ప్రభుత్వ పాలిటెక్నిక్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇ చ్చారు. ఆ తర్వాత అప్పటి కరీంనగర్ ఎంపీ పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని ప్రభుత్వ వైద్య కళాశాల త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతూ లేఖ రాశారు. దీంతో ముఖ్యమంత్రి ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రభాకర్‌కు ముఖ్యమంత్రి కళాశాల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నారంటూ త్వరలోనే చర్యలు తీసుకుంటామంటూ లేఖ రాశారు. ఆ తర్వాత వైద్య విధాన పరిషత్ కమిషనర్, జిల్లా ప్రభుత్వ వైద్యశాలల కో- ఆర్డినేటర్, జిల్లా కలెక్టర్, శాతవాహన యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ సంప్రదింపుల తర్వాత మెడికల్ కాలేజీ కోసం శాతవాహన పీజీ సెంటర్‌కు కేటాయించిన ఖాళీ స్థలంలో 20 ఎకరాలను కేటాయించారు. దీనికి అనుమతులు ఇవ్వాలని ఆనాటి ప్రభుత్వాన్ని కోరగా అక్కడితో ఆ ఫైల్ కదలిక లేకుండా నిలిచిపోయింది. ఈలోగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కల సాకారం కావడం, ఉద్యమనేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 2014 ఆగస్టు 5న కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కరీంనగర్ నుంచి తెలంగాణ ఉద్యమానికి శ్రీకారంచుట్టి ఇక్కడ నుంచి రెండుసార్లు ఎంపీగా ఎన్నికై జిల్లాపట్ల ఎనలేని ప్రేమాభిమానాలున్న కేసీఆర్ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఏడాదిలోగా కళాశాల ఏర్పాటు ఖాయమని జిల్లా ప్రజలంతా విశ్వసించారు. మూడేళ్లయినా ఆ దిశగా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం ఇప్పుడు అందరిని వేధిస్తున్న అంశంగా మారింది.

● అన్ని అర్హతులున్నా..

ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పడితే దానికి అనుబంధంగా టీచింగ్ హాస్పిటల్‌గా ఉండడానికి జిల్లా కేంద్రంలోని ప్రధాన వైద్యశాలకు అన్ని అర్హతలు ఉన్నాయి. 350 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిలో కొత్తగా 150 పడకల మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని కూడా నిర్మించారు. ఆసుపత్రిలోనే ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ కూడా నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలను పెంచడానికి కూడా ఖాళీ స్థలం అందుబాటులో ఉండడంతోపాటు శాతవాహన పీజీ సెంటర్‌కు సంబంధించిన 20 ఎకరాల భూమిని కూడా దీనికి కేటాయించడానికి కలెక్టర్ ప్రతిపాదనలు పంపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళాశాల ఏర్పాటు విషయంలో ఎలాంటి స్పందన లేకుండా పోయింది. 2016 అక్టోబర్ 11న సి ద్ధిపేట ప్రభుత్వ వైద్య కళాశాలకు కేసీఆర్ హామీ ఇవ్వ గా ఎనిమిది నెలల్లో కళాశాలకు సంబంధించిన అన్ని నిర్ణయాలు జరగడంతో కరీంనగర్ కళాశాల వ్యవహారం పెండింగ్‌లో పడినట్లేనని భావిస్తున్నారు. కరీంనగర్ జిల్లాకు పూర్వ వైభవం రావాలంటే తప్పకుండా ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ప్రజల్లో వైద్య కళాశాల ఏర్పాటు విషయంలో పొడుకుంటున్న అభిప్రాయాన్ని గమనించిన జిల్లా మంత్రి ఈటల రాజేందర్ వైద్య, ఆరోగ్య శాఖమంత్రి లక్ష్మారెడ్డి ఇటీవల జిల్లా కేంద్రంలో మాతా శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభించిన సందర్భంలో అన్ని పాత జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలలను నెలకొల్పుతామని ప్రకటించారు. కరీంనగర్ ప్రభుత్వ వైద్యకళాశాల విషయంలో స్థలం కేటాయించినా స్పష్ట మైన ఆదేశాలుగాని, కళాశాల ఏర్పాటుకు ఎన్‌వోసీని జారీ చేసి మొదటి అడుగు వేయడంగాని జరగక పోవ డంతో ప్రజల్లో కళాశాల ఏర్పాటుపై ఉన్న అనుమానాలు తొలగిపోలేదు.

ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఏకంగా నిరవధిక దీక్షకు పూనుకోవడం ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. రాజకీయ అస్త్రంగా దీన్ని ప్రయోగిస్తున్నా ప్రజల మద్దతు ఉండడంతో అండగా నిలిచే అవకాశాలున్నాయని భావిస్తున్నారు.

విద్య, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం

లాంగ్‌మార్చ్‌లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు

టవర్‌సర్కిల్: ఎన్నికలకు ముందు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రగ్భాల్భాలు పలికిన దేశ ప్రధాని నరేంద్రమోడీ మాటలు నీటి మూటలు అయ్యాయని విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడంతో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ దేశ వ్యాప్తంగా కన్యకుమారి నుంచి హుస్సేనివాలా (పంజాబ్) భగత్‌సింగ్ సృతి వనం వరకు లాంగ్‌మార్చ్ పేరుతో బస్సు జాతాను నిర్వహిస్తున్నట్లు ఎఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ, ఎఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు అల్తాప్ అలాం ఖాన్ పేర్కొన్నారు. గురువారం లాంగ్ మార్చ్ బస్సు జాతా కరీంనగర్ చేరుకున్న సందర్భంగా తెలంగాణ చౌక్ నుంచి రెవెన్యూ గార్డెన్ వరకు భారీ ఎత్తున విద్యార్థి యువజన ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. లాంగ్ మార్చ్ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వలీఉల్లాఖాద్రీ, అల్తాప్ అలంకాన్‌లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చే ముందు విద్యా రంగానికి అధిక నిధుల కేటాయించి ప్రభుత్వ విద్యను కాపాడతామన్నా



లాంగ్ మార్చ్‌లో పాల్గొన్న విద్యార్థులు

రు. దేశంలో మత పరమైన విద్యా విధానాన్ని పాఠ్య పుస్తకాల్లో ప్రవేశపెట్టి సంస్కరణలకు ప్రయత్నించడం అత్యంత దారుణమన్నారు. విద్యా రంగంలో శాస్త్రీయ, కామన్ విద్యా విధానాన్ని అమలు చేయాలని, విదేశీ విద్యాలయాలను అరికట్టాలని కెజీ నుంచి పీజీ ఉచిత నిర్భంద విద్యను అందించాలన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని, సమగ్ర వైద్య విధానాన్ని అమలు పర్చాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని సెక్టార్లలోని ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ లాంగ్ మార్చ్ బహిరంగ స భలో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శులు విశ్వజిత్ కుమార్, తిరుమలై రామన్, జెఎన్ యు అధ్యక్షుడు అప్రజిత రాజా, అమ్రితా, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రావి శివరామకృష్ణ, మారుపాక అనిల్‌కుమార్, బి రాములు యాదవ్, రాణా ఓయు నేత స్టాలిన్, ఎఐవైఎఫ్ రాష్ట్ర మాజీ అ ధ్యక్షుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ మాజీ నాయకులు బోయిని అశోక్, పైడిపల్లి రాజు, కూన శోభారాణి, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పైడిపల్లి శ్రీనివాస్, బోనగిరి మహేందర్, ముల్కల మల్లేశం, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎల్‌డి క ళ్యాణ్, సంతోష్‌చారి, పులి రాకేష్, యుగేందర్, మచ్చ రమేశ్, శ్రీశైలం, సట్ల సమ్మయ్య, శ్రావణి, లావణ్య, శ్రావణ్య, మౌనిక, రజిత, సహస్ర, సంధ్య, మానస, అఖిల, మమత, కావ్య, ప్రీతి, అయేషా పాల్గొన్నారు.

విహార యాత్రలో విషాదం..

● విద్యుదాఘాతంతో మహా రాష్ట్రవాసి మృతి
● మరొకరి పరిస్థితి విషమం

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని మంచిర్యాల చౌరస్తాలో ఉన్న ఏ 1 లాడ్జిలో గురువారం ఉదయం జరిగిన విద్యుదాఘాతం ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన మనీష్‌డాగే(35) అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరు విజయ్‌విఠల్ చంద్రకర్ తీవ్రగాయాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మహారాష్ట్రకు చెందిన 9 మంది బుధవారం బొలెరో వాహనంలో నాగపూర్ నుంచి విశాఖపట్నంకు విహార యాత్రకు బయలుదేరారు. రాత్రి 9 గంటలకు కరీంనగర్‌కు చేరుకున్న బృందం మంచిర్యాల చౌరస్తాలోని ఏ1 లాడ్జిలో దిగారు. లాడ్జిలోని రెడవ అంతస్థులోని గదుల్లో రాత్రి బస చేసిన 9 మంది గురువారం ఉదయం విశాఖపట్నంకు బయలుదేరటానికి సిద్ధం అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. మొదట విజ



మనీష్‌డాగే మృతదేహం

య్‌విఠల్ చంద్రకర్ స్నానం చేసిన అనంతరం లాడ్జి పోర్టికోలోకి వచ్చి టవల్‌ను దులుపుతుండగా లాడ్జికి రెండు అడుగుల దూరం నుంచి వెళుతున్న హైటెన్షన్ విద్యుత్ వైర్లు తాకటంతో ఒక్కసారిగా విద్యుదాఘాదానికి గురయ్యాడు. దీంతో అతని అరుపులు విని మనీష్‌డాగే అక్కడికి చేరుకుని విజయ్‌విఠల్ చంద్రకర్‌ను లాగేందుకు ప్రయత్నించగా ఇద్దరికి విద్యుత్‌షాక్ తగిలి కిందపడ్డారు. దీంతో మనీష్‌డాగే అక్కడికక్కడే మృతి చెందాడు. విజయ్‌విఠల్‌చంద్రకర్‌ను కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నా ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోనందును ప్రమాదానికి లాడ్జి నిర్వాహకుడు జైనల్ అబుదిన్ నిర్లక్ష్యమే కారణమని కరీంనగర్ మూడవ ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కాంక్రీట్ మిషన్ కింద పడి ఆపరేటర్ మృతి

పాలకుర్తి: మండలంలోని కుక్కలగూడూర్ వద్ద ప్రాజెక్టు పనుల్లో పని చేస్తున్న అసిస్టెంట్ ఆపరేటర్ కాంక్రీట్ మిక్సర్ మిషన్ కిందపడి గురువారం మృతి చెందాడు. మహబుబ్‌నగర్ జిల్లా అచ్చంపేటకు చెందినమహేష్ (24) బతుకుదెరువు కోసం ప్రాజెక్టు పనుల్లో కాంక్రీట్ మిక్సర్ మిషన్ అసిస్టెంట్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో పనులు పూర్తైన తరువాత విషన్‌ను కడిగి తీస్తుండగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మహేష్ అక్కడకక్కడే మృతి చెందాడు.

తల్లి హత్య కేసులో తనయుడి అరెస్టు



నిందితుడి అరెస్టు చూపిస్తున్న సీఐ శ్రీనివాస్‌రావు

కరీంనగర్ క్రైం : ఆస్తి గొడవల్లో కన్నతల్లిని హత్య చేసిన కేసులో నిందితుడు అయిన మృతురాలి కొడుకు మొగిలి ఎల్లయ్య(33)ను కరీంనగర్ రెండవ ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం కోతిరాంపూర్‌లోని మొగిలి పోచమ్మ(60)ను ఆమె చిన్న కొడుకు మొగిలి ఎల్లయ్య కత్తితో మెడ నరికి అత్యంత దారుణంగా హత్య చేసిన విషయం విదితమే. పోచమ్మ నివాసం ఉంటున్న గది, ఇంటి స్థలంతో పాటు తాగుడుకు డబ్బుల కోసం తల్లితో గొడవపడి ఆగ్రహంతో అక్కడే ఉన్న కత్తితో హత్య చేశాడని కరీంనగర్ ఒకటవ ఠాణా సీఐ తుల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసులో నిందితుడి అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలిచామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

నల్లబెల్లం పట్టివేత

ఓదెల: మండలంలోని కొలనూర్ శివారులో గురువారం ఇద్దరు మహిళల నుంచి 40 కిలోల నల్లబెల్లం, 3 కిలోల పటికను పట్టుకున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ సుల్తానాబాద్‌కుచెందిన జట్టిపాటి వసంత, కాల్వశ్రీరాంపూర్ మండలం పందిల్లకుచెందిన సంపంగి బుచ్చమ్మ నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటిక సామగ్రితో కొలనూర్ శివారులో పట్టుపడ్డారు. వీరిద్దరిని సుల్తానాబాద్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించామని ఎస్ఐ తెలిపారు.

తక్కువ వడ్డీతో రుణాలు అంటూ మోసం

● ఆరుగురు సభ్యులు గల ముఠా అరెస్టు ● రూ. 1.05 లక్షల నగదు స్వాధీనం
● 4 ఏటీఎం కార్డులు, 15 సిమ్‌కార్డులు, 5 సెల్‌ఫోన్ల పట్టివేత

మల్లాపూర్: మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో తక్కువ వడ్డీకి రుణాలను ఇస్తామంటూ ప్రచారం నిర్వహించి మోసానికి పాల్పడిన ఆరుగురు సభ్యులు గల అంతర్‌జిల్లా ముఠాను మల్లాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్‌పల్లి సీఐ సురేందర్, ఎస్ఐ సతీశ్ వివరాలను వెల్లడించారు. పట్టుబడ్డ నిందితుల వద్ద రూ. 1,05,500 నగదు, నాలుగు ఏటీఎం కార్డులు, 15 సిమ్‌కార్డులు, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రెడ్డెపల్లి గ్రామానికి చెందిన గంధాల రాజశేఖర్, కుడెంత శ్రీధర్‌లతో పాటు మరో నలుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కొంతకాలంగా నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి నమ్మిస్తూ తక్కువ వడ్డీకి రుణాలను ఇస్తామంటూ ముందస్తుగా ఆన్‌లైన్ చార్జీలు, ఆర్‌బీఐ ట్యాక్స్, వెరిఫికేషన్ చార్జిస్ చెల్లించాలంటూ నమ్మబలికారు. వీరి మాయమాటలు నమ్మిన సాతారం గ్రామానికి చెందిన గున్నాల రంజీత్‌కుమార్ పలు దఫాల్లో రూ. 1.34 లక్షలు చెల్లించాడు. తరచుగా డబ్బులు అడుగుతుండడంతో అనుమానం వచ్చిన రంజీత్‌కుమార్ పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేయడంతో ఇదంతా మోసం అని తేలింది. రంజిత్ వద్ద మరికొంత డబ్బులు తీసుకోవడానికి స్థానిక మండల కేంద్రంలోని నంది బొమ్మ వద్దకు వచ్చిన ఆరుగురు నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఇందులో రూ. 1.05 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో మరో ఇరువురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పారిపోయిన నిందితులు దొరికితే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉందన్నారు. కేసు పరిశోధనలో చురుకుగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని సీఐ, ఎస్ఐలు అభినందించారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకుంటామని తెలిపారు.



నిందితుల అరెస్టును చూపుతున్న పోలీసులు

పెద్దపల్లిలో బెల్లం పట్టివేత

● దుకాణాలు మూయించి కలెక్టర్ వద్దకు వెళ్లిన వ్యాపారులు
● అధికారుల తీరుపై విమర్శలు



బెల్లం లోడ్‌తో పట్టుబడ్డ లారీ

పెద్దపల్లిటౌన్: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం గురువారం ఉదయం పట్టణంలోని శంకర్‌గంజ్‌లో రెండు లారీల నుంచి బెల్లం దించుతుండగా టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. నాందేడ్ నుంచి వచ్చిన లారీలో 800 కాటన్లు, పుణే నుంచి వచ్చిన లారీలో 370 కాటన్లు ఉన్నాయి. ఒక్కొక్క కాటన్‌లో సుమారు 18 నుంచి 20 కేజీలతో మొత్తం సుమారుగా 230 క్వింటాళ్ల బెల్లం ఉంటుంది. అయితే 370 కాటన్లు తెచ్చిన లారీకి మాత్రం బిల్స్ ఉన్నాయి. ఏ దుకాణంలో ఎంత దించాలన్నా వివరాలుండగా, 800 కాటన్లు తెచ్చిన లారీకి ఏలాంటి బిల్లులు లేవు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు ఆ లారీని సీజ్ చేసేందుకు సిద్ధమయ్యారు. డ్రైవర్లను విచారించారు. ఈ తతంగం అంతా జరుగుతండగా ముగ్గురు ప్రముఖులు అక్కడకు చేరుకుని లారీలను విడిచి పెట్టాలని ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఎక్సైజ్ అధికారులకు, వ్యాపారులకు కాస్త వాగ్వాదం జరగడంతో పోలీసులకు అక్కడకు చేరుకున్నారు. దీంతో వ్యాపారులు అక్కడి నుంచి వెళ్లి తెరిచి ఉన్న కిరాణ దుకాణాలను మూయించారు. అనంతరం అందరూ కలిసి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి శ్రావణ మాసం, సమ్మక్క సారక్క జాతరలు ఉన్న నేపథ్యంలో తెల్ల బెల్లం విక్రయిస్తుంటామని ఈ నేపథ్యంలో బెల్లం గురువారం దిగుమతి చేసుకున్నట్లు వివరించారు. కలెక్టర్ కార్యాలయం, తదితర అధికారుల నుంచి ఇక్కడ విచారణ చేస్తున్న అధికారులకు ఫోన్లు వచ్చాయి. అప్పటి వరకు లారీలను సీజ్ చేస్తామని ప్రకటించిన అధికారులు మాట మార్చి విచారణ తదుపరి సీజ్ చేస్తామని తెలిపారు. ఎలాంటి బిల్లులు లేకుండా పెద్ద మొత్తంలో బెల్లం దించుతున్నది వాస్తవమే అని తేలినప్పటికి ఇంకా విచారణ ఏముంటుందని, కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గుడుంబా మహమ్మారిని తరిమికొట్టేందుకు నల్ల బెల్లాన్ని నిషేదించాలని ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖలకు ఆదేశాలు ఇచ్చారని పండుగలు, పూజల అవసరనిమిత్తం దుకణాల్లో ఒక్కటి రెండు కాటన్లకు తెల్ల బెల్లం మాత్రం విక్రయించవచ్చని అంతకు మించి ఉంటే కేసులు నమోదు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.

అనారోగ్యంతో వ్యాపారి ఆత్మహత్య

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన గూడూరి సురేందర్ (42) అనే వ్యాపారి అనారోగ్యంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గాంధీచౌరస్తాలో రెడిమెడ్ దుకాణాన్ని నిర్వహిస్తూ భార్యా, పిల్లలను పోషిస్తున్నాడు. కొంత కాలంగా కామెర్ల వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్య పరీక్షలు చేయించుకున్నా వ్యాధి నయం కాకపోవడంతో మనస్తాపానికి గురైన సురేందర్ గురువారం ఉదయం ఇంట్లో నుంచి తన ద్విచక్రవాహనంపై వెళ్లాడు. దుకాణం తీయకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబీకులు అతని కోసం గాలింపు చేపట్టారు. పట్టణ శివారులో ఉన్న కార్గిల్‌లేక్ వద్ద ద్విచక్రవాహనం ఉండటం, చెరువులో చెప్పుల జత ఉండడంతో కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సురేందర్ మృతదేహాన్ని బయటకు తీయించారు. భార్య ఉమ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

వ్యభిచార గృహాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని సుభాష్‌నగర్, కృష్ణనగర్‌లో వ్యభిచార గృహాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు చేశారు. పలువురిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కరీంనగర్‌లోని సుభాష్‌నగర్, కృష్ణనగర్‌లో వ్యభిచారం నడుస్తుందన్న సమాచారంతో టాస్క్‌పోర్స్ పోలీసులు వ్యభిచార గృహాలపై దాడులు చేశారు. సుభాష్‌నగర్‌కు చెందిన మహిళ కొద్ది నెలలుగా వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తోంది. గురువారం సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆమె ఇంటిపై దాడి చేయడంతో ఒక యువతి, హైదరాబాద్‌లోని జీడిమెట్లకు చెందిన నగల సందీప్‌రెడ్డి పట్టుబడ్డాడు. సందీప్‌రెడ్డితోపాటు వ్యభిచార గృహం నిర్వాహకురాలిని అదుపులోకి తీసుకుని కరీంనగర్ మూడవ ఠాణా పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బొమ్మకల్ గ్రామపంచాయతి పరిధిలోని కృష్ణనగర్‌లో కూడా వ్యభిచారం నడుస్తుందన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ బృందం ఒక ఇంటిపై దాడి చేయగా ఇద్దరు మహిళతోపాటు ఒక విటుడు పట్టుబడ్డాడు. కృష్ణనగర్‌కు చెందిన మహిళ కొన్నేళ్లుగా వ్యభిచారం నిర్వహిస్తూ డబ్బులు సంపాదిస్తోంది. గురువారం కూడా వ్యభిచారం నడిపిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. మానకొండూర్ మండలం ఊటూర్ గ్రామానికి చెందిన సంగెం నాగయ్య అనే విటుడితో పాటు నిర్వహకురాలిని అదుపులోకి తీసుకొని రూరల్ పోలీసులకు అప్పగించారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ దాడులలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, కరీంనగర్ రూరల్ ఎస్ఐ తిరుమల్ సిబ్బంది పాల్గొన్నారు.

భూ తగాదాల్లో ఇరు వర్గాల దాడులు

● హత్యాయత్నం చేశారని ఒక వర్గం ఆరోపణ



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమ్మయ్య, రాజ్‌కుమార్

హుజూరాబాద్ రూరల్: హుజూరాబాద్ పట్టణ పరిధిలోని గణేశ్‌నగర్ వద్ద ఉన్న ఓ భూమి వివాదంలో రెండు కుటుంబాలు పరస్పరం దాడికి పాల్పడ్డాయి. బాధితులు పోలీసులను ఆశ్రయించారు. గన్నారపు ఐలయ్య, రవీందర్ ఇద్దరూ అన్నదమ్ములు. 20 ఏళ్ల క్రితం మైసయ్య అనే వ్యక్తి దగ్గర ఐలయ్య, రవీందర్‌లు భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. భూమిని చదును చేస్తుండగా ఆభూమి తమదేనని రంగాపూర్ గ్రామానికి చెందిన బండి సమ్మయ్య కుటుంబం వచ్చి ఐలయ్య వర్గంపై దాడికి పాల్పడ్డారు. దీంతో ఐలయ్య టౌన్ సీఐ రమణమూర్తికి ఫిర్యాదు చేశాడు. ఐలయ్య కుటుంబ సభ్యులు కూడా తమపై హత్యాయత్నానికి పాల్పడ్డారని బండి సమ్మయ్య, భార్య, కొడుకు, కోడలు ఆరోపిస్తున్నారు. 208ఎ సర్వే నంబరులో తమకు భూమి వస్తుందని తమ కుటుంబ సభ్యులపై క్రిమిసంహారక మందు తాగించి దాడి చేశారని వారు తెలిపారు. పోలీసులు సమ్మయ్య కుటుంబాన్ని హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. సమ్మయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు అందలేదని సీఐ తెలిపారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్: మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామ రైల్వేస్టేషన్లో మంగళవారం అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తి రైల్లో నుంచి కింద పడి మృత్యువాత పడ్డాడు. కాజీపేట వైపు వెళ్లే గుర్తు తెలియని రైల్లో నుంచి కింద పడ్డాడని, వయస్సు 35సంవత్సరాలు, బ్లూ కలర్ ఫుల్ షర్టు, యాష్ కలర్ ప్యాంట్ వేసుకొని ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో భద్రపరిచినట్లు తెలిపారు.

తెలంగాణకు పట్టిన శని కేసీఆర్

● తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పిశాచా? ● సీఎం వాఖ్యలు న్యాయవ్యవస్థను కించపరిచేలా ఉన్నాయి
● 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు పరాజయం తప్పదు ● సీఎల్పీ ఉపనేత టి జీవన్‌రెడ్డి

కరీంనగర్ టౌన్: ఎన్నో ఆశలు, ఆశయాలతో ఏర్పడిన తెలంగాణకు కేసీఆర్ శనిలా దాపురించారని కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉపనేత టి జీవన్‌రెడ్డి విమర్శించారు. కరీంనగర్‌లోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌తో కలిసి గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్‌శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను విలీనం చేయడంపై కోర్టు స్పందన చూసిన కేసీఆర్ బుధవారం పాత్రికేయుల సమావేశంలో మతిభ్రమించి మాట్లాడారన్నారు. సీఎం హోదాలో ప్రభుత్వ ప్రక్రియకు ఎమైనా అడ్డంకులు, సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించేందుకు ప్రయత్నించాల్సింది పోయి, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలను బాధ్యులను చేస్తూ కాంగ్రెస్‌ను పిశాచిగా పోల్చడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీమాంధ్రలో పార్టీకి నష్టం వాటిల్లుతుందని అంచనా వేసినప్పటికీ తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించిన కాంగ్రెస్ విద్యార్థుల ఆత్మబలి దానాలకు ముగింపు పలకాలని తెలంగాణ ఇచ్చిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

● వారసత్వ ఉద్యోగాల బాధ్యత ఎవరిది?..

సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత కేసీఆర్‌ది కాదా అని ప్రశ్నించారు. సీఎంగా బాధ్యతలు తీసుకున్న వెంటనే సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు ఇస్తే ఇప్పుడీ సమస్య వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. రెండేళ్లు కాలయాపన చేసి, సింగరేణి కార్మిక సంఘాల ఎన్నికలు దగ్గరపడ డంతో రిటైరుమెంట్ వయసును రెండేళ్ల నుంచి ఏడాదికి కుదించి వారసత్వ ఉద్యోగాలను తెరపైకి తెచ్చారని ఆరోపించారు. వారసత్వ ఉద్యోగాలకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు. తెలంగాణ కార్మిక సంఘం కార్మికులు అంతర్గత కుమ్ములాటలతో కోర్టును ఆశ్రయిస్తే దాన్ని కూడా కాంగ్రెస్‌కు ఆపాదించడాన్ని ఖండించారు. ఉద్యోగాల క్రమ బద్ధీకరణ, కొత్త ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో రిజర్వే షన్లను పాటించకపోవడంతో కోర్టు జోక్యం చేసుకుం టుందని తెలిపారు. సీఎం చేసిన వాఖ్యలు న్యాయవ్యవస్థను కించపరిచేలా ఉన్నాయని విమర్శించారు. రిజర్వేషన్లను పాటించకపోవ డంతో ఎస్సీ, ఎస్టీ, అల్ప సంఖ్యాక వర్గాలకు తీవ్ర నష్టం వాటిల్లు తోందన్నారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ఉద్యోగాల భర్తీని కాంగ్రెస్ అడ్డుకుంటుందని సీఎం అనడం సరి కాదని స్పష్టం చేశారు.

● న్యాయస్థానాన్ని ఆశ్రయించే వీలుంది..

సమాజంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ మాత్రమే లేవని, బాధితులెవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయించే వీలుంటుందనే విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని జీవన్‌రెడ్డి సూచించారు. 2013 భూసేకరణ చట్టం రూపకల్పనలో భాగస్వాములైన కేసీఆర్ ఆ చట్టాన్ని ఉల్లంఘించి 123 చట్టాన్ని తీసుకురావడాన్ని కోర్టు తప్పుపట్టిందని, దీంతో 2017లో రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టానికి రూపకల్పన చేసిందన్నారు. రీడిజైనింగ్ కారణంగానే ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం జరుగుతోందని, కాళేశ్వరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించే అవకాశమున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ డీపీఆర్ సమర్పించలేదని ఆరోపించారు. ప్రాజెక్టులు, ఉద్యోగాలను అడ్డుకుంటున్నారని సీఎం కేసీఆర్ అబద్దాలతో ఇంకెన్నాళ్లు ప్రజలను మభ్యపెడతారని ప్రశ్నించారు. ఇసుక దోపిడీ దారులెవరో ప్రజలకు తెలుసునని, లారీ డ్రైవర్ గౌడ్ కావడంతో పొన్నం ప్రభాకర్‌కు హస్తముందని చెబుతున్నారన్నారు. ఇసుక క్వారీ ఎవరిదో, సంతోష్‌రావు ఎవరికి దగ్గరి బంధువో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. నేరెళ్ల ఘటన తెలిసి చేసినా, తెలియక చేసినా బాధ్యులను శిక్షించే బాధ్యత ప్రభుత్వానిది కాదా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ తొలి పర్యటన సందర్భంగా కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని చేసిన హామీని నిలబెట్టుకోవాలని పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరాహార దీక్ష చేపడుతానని హెచ్చరించినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ ప్రభుత్వం పక్షాన ప్రకటన చేయాలని లేకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని, జిల్లా ప్రజలు సంఘీభావం తెలుపాలని జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు పరాభవం తప్పదన్నారు.

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సిటీ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్, మాజీ మేయర్ డి శంకర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఆకుల ప్రకాశ్, డీసీసీ అధికార ప్రతినిధి ఒంటెల రత్నాకర్, టీపీసీసీ కార్యదర్శి గందె మాధవి మహేశ్, బీసీసెల్ అధ్యక్షుడు డిండిగాల మదు, తాటికొండ భాస్కర్, బూస అంజయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను చంపడానికే అధికారంలోకి వచ్చారు

● సీఎంపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
● ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం



కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేస్తున్న నాయకులు

గోధుమ రవ్వ	35.00
మైసూర్‌పప్పు	75.00
శనగ పిండి	130.00
చింతపండు	100.00
ఎల్లిగడ్డలు	160.00
అల్లం	60.00
చక్కెర	42.00

బియ్యం ధరలు (క్వింటాలుకు..)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	4200	3800
హెచ్‌ఎంటీ	4400	3900
ఎర్రమల్లెలు	3000	2800
స్వర్ణమసూరి	3400	2500
జై శ్రీరాం	5000	4200



బులియన్



బంగారం
(24క్యారెట్లు): 29,800
(22క్యారెట్లు): 27,400
వెండి(కిలో) : 40,000

ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

● డీఎస్‌యూ నాయకులు, విద్యార్థుల వినూత్న నిరసన

గంగాధర: ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరుతూ గురువారం గంగాధర చౌరస్తాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డెమోక్రటిస్ స్టూడెంట్స్ యూనియన్ (డీఎస్‌యూ) ఆధ్వర్యంలో నాయకులు, విద్యార్థులు టిఫిన్ బాక్స్‌లను చూపుతూ నిరసన చేపట్టారు. ప్రభుత్వ కళాశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ప్రస్తుతం ఆ ఊసే ఎత్తకపోవడంతో కాలేజీకి ఇళ్ల నుంచి భోజనం తెచ్చుకోవల్సి వస్తోందని విద్యార్థులు, డీఎస్‌యూ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్‌యూ జిల్లా ఇన్‌చార్జి జనార్దన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీలు, మూత్రశాలలతో పాటు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌యూ మండల ఇన్‌చార్జి సంపత్, కళాశాల కమిటీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, విద్యార్థి నాయకులు అఖిల, శిరీష, సందీప్, రవి, వేదవ్యాస్, కల్పన, శ్రీనివాస్, సౌమ్య, అనూష, కిరణ్ పాల్గొన్నారు.



టిఫిన్ బాక్స్‌లతో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

'ఉపాధ్యాయులు ఉత్తమ బోధనను అందించాలి'

చొప్పదండి: ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించాలని జిల్లా సహకార అధికారి, మండల ప్రత్యేక అధికారి గుర్రం ఇంద్రసేనారెడ్డి అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చొప్పదండిలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశానికి సైనికులు, రైతులు, వైద్యులు, ఉపాధ్యాయులు వెన్నెముకలాంటివారని, విద్యార్థులకు పొదుపు ఆవశ్యకత, అవినీతి నిర్మూలన, నీరు, విద్యుత్ పొదుపు, తల్లిదండ్రులను గౌరవించడం లాంటివి నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాజస్వామి, వైద్యుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాక్సిన్‌లపై అవగాహన సదస్సు


మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్

చొప్పదండి: ఈ నెల 17న ఎంఆర్ వ్యాక్సిన్‌లను ప్రారంభించనున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్ అన్నారు. గురువారం చొప్పదండి పీహెచ్‌సీలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వ్యాక్సిన్‌లపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు శ్రీకర్, సీహెచ్‌వో ప్రసాద్, ఎంఈవో రాజస్వామి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ పిల్లల శరణాలయంలో హరితహారం


గుంతలు తవ్వుతున్న ఎస్సై స్వరూప్ రాజ్, యువకులు

గంగాధర: మండల కేంద్రంలోని అనాథ పిల్లల శరణాలయం వద్ద గురువారం ఎస్సై స్వరూప్ రాజ్, సిటిజన్ ఫోరం సభ్యులు గుంతలు తవ్వి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అనాథ పిల్లల కోసం మాతృ సేవా సంస్థ పక్షాన అంబేద్కర్ భవనంలో అన్ని వసతులు కల్పించి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం శుభ పరిణామం అన్నారు. అనాథలను చేరదీసి వసతి కల్పించడం ద్వారా మాతృ సేవా సంస్థ మంచిపేరు గడించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు ఈరవేణి కనుకయ్య, కంకణాల రాంగోపాల్‌రెడ్డి, పిట్టల మనోహర్, చాట్ల రమేశ్, ఆమ సంతోష్, గాలి భాస్కర్, మాతృ సేవా సంస్థ వ్యవస్థాపకుడు గంగాధర మోహన్ పాల్గొన్నారు.

'విద్యారులకు ఆత్మ విశ్వాసమే ముఖ్యం'

గంగాధర: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఛేదించడానికి ఆత్మ విశ్వాసమే ముఖ్యమనే విషయాన్ని గుర్తెరగాలని తెలంగాణ సైకాలజిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ కరీం అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మైండ్ పవర్ రహస్యాలపై విద్యార్థులకు సైకాలజిస్టు కరీం శిక్షణను నిచ్చారు. విద్యార్థులు మానసికమైన అవరోధాలను తొలుత అధికమించడానికి ప్రయత్నం చేయాలని, తద్వారే జ్ఞాపక శక్తి, ఆత్మ విశ్వాసం పెంపొందుతాయని సూచించారు. ఈ శిక్షణ తరగతుల్లో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జస్పాల్ సింగ్ బట్టి, లెక్చరర్స్ పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ దీక్ష విరమణ

రామడుగు: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా రామడుగులో దీక్షలు చేపట్టిన ఎంఆర్‌పీఎస్ నాయకులు గురువారం విరమించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి అంజనేయులు గౌడ్ వారికి నిమ్మ రసం ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు తడగొండ శంకర్ నాయకులు బాపురాజు, తిరుపతి పాల్గొన్నారు.

రెండు ఆలయాల్లో చోరీకి యత్నం

చొప్పదండి: మండల కేంద్రంలోని శ్రీశివకేశవ ఆలయం, ఎల్లమ్మ దేవాలయంలో దొంగలు చోరీకి యత్నించారు. బుధవారం రాత్రి ఆలయాల గేట్ తాళాలను పగులగొట్టిన దుండగులు లోనికి ప్రవేశించేందుకు విఫలయత్నం చేశారు. గురువారం ఉదయం స్థానికులు పోలీసులకు సమాచారాన్ని అందించడంతో ఎస్ఐ చంద్రశేఖర్ అక్కడికి వెళ్లారు. సీసీ కెమెరాల పుటేజీని పరిశీలిస్తున్నామని తెలిపారు.

'ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి'


రిలే దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గంగాధర: ఎస్సీల ఏ, బీ, సీ, డీ వర్గీకరణకు ప్రస్తుత వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి వేల్పుల వీరన్న, పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి మ్యాక లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గంగాధర మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన రిలే దీక్ష శిబిరాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యా ప్తంగా అన్ని మండల కేంద్రాల్లో రిలే దీక్షలు మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు చేస్తున్నారని అన్నారు. న్యాయబద్ధంగా ఉన్న తమ డిమాండ్‌పై కేంద్ర, ప్రభుత్వ పాలకులు శ్రద్ధ చూపి బిల్లుకు ఆమోదం తెలిపేలా కృషి చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపేంత వరకు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో చేపట్టిన ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని వారు తేల్చి చెప్పారు. ఈ రిలే దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చిలుముల రాజయ్య, మండలశాఖ అధ్యక్షుడు గంగాధర రఘు, నాయకులు బెజ్జంకి అనిల్, ప్రణయ్, సుంకె లక్ష్మణ్, గంగాధర ఎల్లయ్య, సామెల్, అనిల్, ప్యాట రాజయ్య, గంగయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

కరీంనగర్‌కు వైద్య కళాశాలను మంజూరు చేయాలి

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మెడిపల్లి సత్యం

రామడుగు: కరీంనగర్‌కు వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తానని సీఎం ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మెడిపల్లి సత్యం డిమాండ్ చేశారు. రామడుగు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్‌లో సీఎం కేసీఆర్ సామాజిక వర్గానికి చెందిన వారి వైద్య కళాశాలలు ఉన్నందునే ప్రభుత్వ కశాశాలను మంజూరు చేయడం లేదని ఆరోపించారు.. సిద్దిపేట మీద ఉన్న ప్రేమ కరీంనగర్ మీద లేదన్నారు. వైద్య కళాశాల కోసం టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ చేపడుతున్న నిరవధిక దీక్షకు టీడీపీ మద్దతు ఉంటుందని చెప్పారు. నేరెళ్ల ఘటనలో అత్యుత్సాహం ప్రదర్శించి అమాయకులపై కేసులు బనాయించిన పోలీసులపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు.

అర్మూర్, స్టేషన్‌ఘన్‌పూర్ లేదర్ పార్క్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం చొప్పదండిని ఎందుకు మరిచిందని ప్రశ్నించారు. లేదర్ పార్క్ నిధులు కేటాయించడంలో స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు విఫలమయ్యారని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష కార్యదర్శులు అమిరి సెట్టి సుధాకర్, బండ అజయ్ రెడ్డి, నేరెళ్ల వెంకటేష్ గౌడ్, కోరె గట్టయ్య, బీరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాపిరెడ్డి, ఖాసీం శరీష్, కాంతయ్య రవీందర్, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధ చూపితేనే ప్రభుత్వ బడికి మనుగడ

● కాసారం స్కూల్ ఉపాధ్యాయులకు ఎంపీడీవో సూచన


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో కుమారస్వామి

గంగాధర: మండలంలోని కాసారం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు శ్రద్ధ చూపి పిల్లల సంఖ్య పెంచితేనే బడికి మనుగడకు ఉంటుందని ఎంపీడీవో అలుగోజు కుమారస్వామి అన్నారు. గురువారం ఆయన పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పాఠశాలలో అయిదుగురు ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకొని విద్యాబోధన చేయడానికి ప్రాధాన్యమివ్వాలని, స్కూళ్లు మూతపడితే మీ భవిష్యత్తు ఏంటో తేల్చుకోవాలని మందలించారు. పాఠశాలలో 25 మంది పిల్లలు ఉన్నట్టు చెపుతున్నా కేవలం 15 మంది విద్యార్థులే హాజరు కావడం, హాజరైన విద్యార్థులకు సరిగా హాజరు వేయకపోవడం ఏంటని టీచర్లను ప్రశ్నించారు. మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. పక్కనే ఉన్న అంగన్‌వాడి పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎంత మంది ఉన్నారని, చిన్నారులకు సరుకులు, భోజన సక్రమంగా అందిస్తున్నారా..? లేదా..? అని అంగన్‌వాడీ టీచర్, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

చిన్నారులకు ఆట వస్తువుల పంపిణీ


చిన్నారులకు ఆటవస్తువులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

చొప్పదండి: మండలంలోని కొలిమికుంటలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆట వస్తువులను పంపిణీ చేశారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని చిన్నారులకు ఆటవస్తువులను సర్పంచ్ నెరుమట్ల మల్లేశం అందజేశారు. గర్భిణులు ప్రతిరోజు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి పాలు, గుడ్లను తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి, ఏఎన్ఎంలు సుజాత, మలీశ్వరి, లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గోపాల్‌రావుపల్లిలో..

గంగాధర: మండలంలోని గోపాల్‌రావుపల్లి గ్రామంలో గురువారు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. గ్రామంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో తల్లిపాల ప్రాధాన్యం వివరించారు. సర్పంచ్ నాగారపు జ్యోతితోపాటు అంగన్‌వాడీ టీచర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈజీఎస్ నుంచి ఏపీఎం సహా ముగ్గురి తొలగింపు

గంగాధర: మండల కేంద్రంలోని ఈజీఎస్ ఏపీఎంతో సహా ముగ్గురు సిబ్బందిని తొలగిస్తూ గురువారం డీఆర్‌డీఏ పీడీ నుంచా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈజీఎస్‌లో ఏపీఎంగా పని చేసిన డి శ్రీనివాస్, టెక్నీషియన్ అసిస్టెంట్ బీ చంద్రమౌళి, కంప్యూటర్ ఆపరేటర్ వీ సుజాత, క్షేత్రస్థాయి సహాకుడు మహేందర్ వర్మలు కుమ్మక్కై గంగాధర చెరువులో మట్టి తీసినట్టు చూపి రికార్డులు లేకుండానే సుమారు లక్షా 73 వేల పైచిలుకు రూపాయలను స్వాహా చేసినట్టు ఎంపీటీసీ సభ్యులు చేసిన ఫిర్యాదుపై సస్పెండ్ చేశారు. అయితే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపిన డీఆర్‌డీఏ అధికారులు అవినీతి నిరూపణ కావడంతో వారిని ఈజీఎస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులను జారీ చేశారని ఎంపీడీవో అలుగోజు కుమారస్వామి తెలిపారు.

గోలిరామయ్యపల్లిలో హరితహారం

రామడుగు: మండలంలోని గోలిరామయ్యపల్లిలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గోపాల్‌రావుపేట మార్కెట్ చైర్మన్ పూడూరి మణమ్మ మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఉప్పుల అంజనీప్రసాద్, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up share capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. **What is "Composite Cash Credit"?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a	5) e	9) d	14) b	19) a	24) a
2) e	6) a	10) d	15) e	20) a	25) b
3) e	7) a	11) b	16) a	21) e	26) b
4) d	8) a	12) e	17) a	22) a	27) b
		13) b	18) b	23) b	28) a

ఉద్యోగాలు

మిధాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిధాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. ఫాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం ఫాస్ఫేట్ బి) కాల్షియం ఫాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. ఫాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే ఫాస్పరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. ఫాస్పరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) $-210.5^{\circ}C$ బి) $-33^{\circ}C$
సి) $0^{\circ}C$ డి) $-330^{\circ}C$

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) $2\,^1/_2$ బి) $1\,^1/_2$ సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెప్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి 2) బి 3) డి 4) సి 5) డి 6) బి 7) బి
8) బి 9) ఎ 10) బి 11) సి 12) డి 13) ఎ 14) ఎ
15) సి 16) ఎ 17) బి 18) సి 19) డి 20) సి 21) ఎ 22) సి 23) సి
24) బి 25) డి 26) డి 27) సి 28) సి 29) ఎ 30) బి 31) ఎ 32) సి
33) డి 34) డి 35) డి 36) బి 37) సి 38) ఎ 39) ఎ 40) బి 41) బి
42) సి 43) డి 44) ఎ 45) బి 46) ఎ 47) బి 48) సి 49) ఎ

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 106

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత: హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89

గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.

డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్

ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్


ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 కరీంనగర్
శుక్రవారం ○ 4-8-2017



రాజన్న సన్నిధిలో నేడు లఘు దర్శనం

● అమ్మవారికి ప్రత్యేక పూజలు

వేములవాడ: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో 4వ తేదీ శుక్రవారం లఘు దర్శనం అమలు చేయనున్నారు. మూలా నక్షత్ర యుక్త శ్రావణ వరలక్ష్మీ శుక్రవారం సందర్భంగా గర్భగుడి దర్శనాలను నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఉదయం, సాయంత్రం శ్రీరాజరాజేశ్వరీదేవి అమ్మవారికి, సాయంత్రం శ్రీమహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆయన వివరించారు.

సౌభాగ్యలక్ష్మి.. రావమ్మా..

● నేడు శ్రావణ శుక్రవారం

● మహిళల వరలక్ష్మీ వ్రతాలు, సువాసినీపూజలు

● కిటకిటలాడనున్న ఆలయాలు, గృహాలు



కరీంనగర్ కల్చరల్: పవిత్ర శ్రావణ మాసంలో రెండవ శుక్రవారం వచ్చే శ్రావణ(వరలక్ష్మి) శుక్రవార పర్వదినాన్ని నేడు మహిళలు ఘనంగా నిర్వహించు కోనున్నారు. స్త్రీలకు, యువతులకు అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక రోజుల్లో ఈ రోజు ఒకటి. వాయినాలు, వరల క్ష్మి వ్రతాలు, కుంకుమ పూజలకు పెట్టింది పేరైనా ఈ శుక్రవారం లక్ష్మి అమ్మవారిని కొలిస్తే సకల శుభాలు, సౌభాగ్యం సిద్ధిస్తాయని మహిళల విశ్వాసం. దేవదేవుడి వక్షస్థలంలో స్థిరంగా నిలిచి ఉండే లక్ష్మీదేవీ వ్రతాన్ని నిర్వహించడం సౌభాగ్య సూచకం. ప్రాచీన కాలం నుంచి కూడా వరలక్ష్మి శుక్రవారాన్ని సీత, ద్రౌపది, సావిత్రి, మండోదరి వంటి పతివ్రతలు ఈ వ్రతాన్ని ఆచరించారని పురాణాలు చెబుతున్నాయి. ప్రతి మహిళ ఇతర మహిళలను, యువతులను అమ్మవారి రూపంలో కొలిచి నియమ నిష్టలతో వ్రతాన్ని ఆచరించాలని పలు శాస్త్రాలు చెబుతున్నాయి. లక్ష్మీదేవి సంపదకేకాక అష్టలక్ష్ముల రూపంలో పలు ఫలితాలను ఇచ్చే దేవతగా ఉన్నందున దీన్ని ఉత్కృష్టమైన దినంగా భావిస్తారు. ఈ వ్రతాచరణ వల్ల దారిద్ర్యాది బాధలు తొలగి సుఖశాంతులతో జీవితాన్ని గడుపుతారని వేద, పురాణ, ఇతిహాసాలు చెబుతున్నాయి. మహిళలు ఉదయమే లేచి గృహాన్ని మామిడి తోరణాలు, పూలతో అలంకరించుకుని శుచిగా తలంటు స్నానాలు ఆచరించి అమ్మ వారి పూజకు సిద్ధమౌతారు. పూజా గృహాల్లో అమ్మవారి ప్రతిమ, చిత్రపటాన్ని నిలిపి సంకల్పం చెప్పుకుని వ్రతాన్ని ఆచరిస్తారు. ఉపవాసాలు పాటిస్తారు. తప్పని సరిగా ఆలయ సందర్శనం చేసి మొక్కులు చెల్లించుకుంటారు. అభిషేక అర్చనలు జరుపుతారు. సాయంత్రం మహిళలను, కన్యలను తమ గృహాలకు ఆహ్వానించి పసుపు కుంకుమలు వాయినాలుగా పంచి తమకు సుమంగళీ యోగ్యత, సౌభాగ్యాల్ని ప్రసాదించాలని కోరుకుంటారు. పండ్లు, పూలు, తాంబూలం, ప్రసాదం ఇచ్చి సువాసిని(ముత్తైదువ) పూజ జరుపుతారు. త్రికరణ శుద్ధిగా అమ్మవారిని పూజిస్తూ అమ్మ సేవలో తరిస్తూ ఆధ్యాత్మిక భావంతో పరవశించి పోతారు.

● **వరలక్ష్మీ వ్రతం ఇలా ఆచరించాలి...**

శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతంలో భాగంగా మహిళలు, కన్యలు ఉదయమే నిద్రలేచి శుచిగా పూజా గృహాన్ని శుద్ధిచేసి మామిడి తోరణాలతో పూలతో అలంకరించుకోవాలి. వీలైతే దంపతులు లేదా విడిగా అయితే ఓ టవల్ భుజాన వేసుకొని పూజలో పాల్గొనాలి. పీఠం ఏర్పాటు చేసి దానిపై బియ్యం పోసి అమ్మ వారి ప్రతిమ లేదా ఫొటో ఉంచి షోడషోపచారాలు జరపాలి. చేతికి తోరాన్ని ధరించాలి. తొమ్మిది దారాలు, తొమ్మిది ముడులతో మూడుతోరాలు తయారుచేసుకోవాలి. ఒకటిఅమ్మ వారికి, ఒకటి పూజ చేసేవారికి మరొకటి ముత్తైదువకు కట్టాలి. దీన్నే నవ సూత్రం అంటారు. నవ సంఖ్య నవగ్రహాలు, నవనాడులు, నవ గ్రంధులు సూచిస్తుంది. ఆ తోరాన్ని బధ్నామి దక్షిణ హస్తే నవసూత్రం శుభప్రదం, పుత్ర పౌత్రాధి వృద్ధించ మమ సౌఖ్యందేహిమే అంటూ కుడిచేతికే ధరించాలి. ఒక రాత్రి గానీ ఒక పగలు గానీ ఉంచుకొని ఆ తర్వాత తీసి వేయాలి. వరలక్ష్మి శుక్రవార కథను వినాలి. చదవాలి. కుంకుమార్చన తర్వాత నైవేద్యాలు, హారతి సమర్పించి తీర్థ ప్రసాదాలు తీసుకోవాలి. ఉపవాసం పాటిస్తే మంచిది.సాయం త్రం ముత్తైదువలను ఆహ్వానించి పసుపు కుంకుమలు, పప్పు బెల్లం, శనిగలు, తాంబూలం వాయినాలుగా ఇచ్చుకోవాలి.



పూజలు చేస్తున్న మహిళలు (ఫైల్)

● **మహాశక్తి ఆలయంలో విస్తృత ఏర్పాట్లు..**

జిల్లా కేంద్రంలోని చైతన్యపురి మహాశక్తి ఆలయంలో వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా పూలు తెప్పించి ఆలయాన్ని ముస్తాబు చేశామని నిర్వాహకుడు బండి సంజయ్‌కుమార్ తెలిపారు. భక్తులకు ఇబ్బందులుకలుగ కుండా అన్ని చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఉదయం ముగ్గురు అమ్మవార్లకు అభిషేకం, సాయంత్రం మహిళలతో సామూహిక కుంకుమార్చనలు, హారతి నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

● **పులు ఆలయాల్లో**

నగరంలోని పలు ఆలయాల్లో ఆయా ఆలయాల నిర్వాహకుల ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు, ప్రత్యేక పూజలు జరగనున్నాయి.

మొక్కలకు జియో ట్యాగింగ్ చేయాలి

● జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: మూడో విడత హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలకు వంద శాతం జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ ఎంపీడీవోలను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో హరితహారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు లేనందు వల్ల మొక్కలు నాటడం ఆపి మొక్కల జియో ట్యాగింగ్ అంచనాల తయారీ, మొక్కల సైట్ల రిజిస్ట్రేషన్ పనులు వందశాతం పూర్తి చేసుకోవాలని అన్నారు. గుంతల పేమెంట్లు చేయాలని సూచించారు. జిల్లాలో ఇంత వరకు 24 లక్షల మొక్కలు నాటామని కలెక్టర్ తెలిపారు. అందులో 6 లక్షల మొక్కలకు జియోట్యాగింగ్ పూర్తి అయ్యిందని, మిగిలిన మొక్కలకు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో మొక్కలు నాటడానికి పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్అండ్‌బి రోడ్లు, కుంటలు, చెరువులు, రైల్వే లైన్లు, వాగులు, ఒర్రెలు, మొదలగు స్థలాలను గుర్తించాలని, వాటిలో ఎన్ని మొక్కలు నాటవచ్చునో అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. జిల్లాలో పూలు, పండ్ల మొక్కలు ప్రతి ఇంటికి పది పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన మొక్కలను తెప్పిస్తామని ఇండెంట్ సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వెంకటేశ్వర్‌రావు, ఆర్డీవోలు రాజాగౌడ్, చెన్నయ్య, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, సీపీవో సుబ్బారావు, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్, జడ్పీ సీఈవో పద్మజారాణి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

- జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: కరీంనగర్ పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో 15న నిర్వహించనున్న భారత స్వాతంత్ర్య దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని జా యింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ ంపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకలకు పరేడ్ గ్రౌండ్‌ను ముస్తాబు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. టెంట్లు, షామియానాలు, కుర్చీలు, సిట్టింగ్ ఏర్పా ట్లు చేయాలని ఆర్డీవో, తహసీల్దార్‌ను ఆదేశించారు. పరేడ్ గ్రౌండ్‌లో తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని మున్సిపల్ అదనపు కమిషనర్‌ను ఆదేశించారు. సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని రేడియో ఇంజనీర్‌ను ఆదేశించారు. వేడుకల సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు, పాఠశాలల చిన్నారులను ఎంపిక చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వెంకటేశ్వర్‌రావు, ఆర్డీవో రాజాగౌడ్, డీపీవో నారాయణరావు, సీపీవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్